ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 30 | బుధవారం 29 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715




- నష్టం నివారించేందుకు అప్రమత్తంగా వుండాలి...
- రియల్ టైంలో మొబైల్ సందేశాలు...
- గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు..
- లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే...
- కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం...
- మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష ...

**అమరావతి, అక్టోబర్ 28 :**

మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావంచూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని (మిగతా 2లో)

## తుపాను తీవ్రతపై మంత్రి లోకేష్ ఆరా

- ఎమ్మెల్యేలతో మాట్లాడి వివరాలు సేకరణ
- అప్రమత్తంగా వుంటూ ప్రజలకు అండగా వుండాలని సూచన..
- ఎలాంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని హితువు..
- సంక్షోభాన్ని ఎదుర్కునేందుకు నిత్యం అందుబాటులో వుండాలని ఆదేశం..
- ప్రజలు అధికారులు, సమన్వయంతో వుండేలా చూడాలి..
- ఎమ్మెల్యేలతో మంత్రి లోకేష్..



**అమరావతి, అక్టోబర్ 28 :**

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొంథా తుపాను తీవ్రతపై మంత్రి నారా లోకేష్ ఆరా తీశారు. వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను వాకబు చేశారు. ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో మంత్రి మాట్లాడారు. అలాగే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, (మిగతా 2లో)

## హైకోర్టు మధ్యంతర స్టే

### ఆర్ఎస్ఎస్ ఆంక్షలపై కర్నాటక ప్రభుత్వానికి చుక్కెదురు




**బెంగుళూరు, అక్టోబర్ 28 :**

కర్ణాటక హైకోర్టులో సిద్ధరామయ్య ప్రభుత్వానికి చుక్కెదురైంది. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి చేస్తూ.. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల అమలును నిలిపివేసింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. (మిగతా 2లో)

## బీహార్‌లో ఇంటికో జాబ్

### అధికారంలోకి రాగానే అమలు మేనిఫెస్టోని విడుదల చేసిన తేజస్వి



**పాట్నా, అక్టోబర్ 28 :**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని (మిగతా 2లో)

## సుందిళ్ల వరకూ నీళ్లు

### 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, అక్టోబర్ 28 :**

తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశంచేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ..అంచనాల నుతయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకు వచ్చేందుకు (మిగతా 2లో)

## దేశ రాజధానికి ఇదేం దుస్థితి

### ఢిల్లీలో పడిపోయిన గాలి నాణ్యత కృత్రిమ వర్షం కురిపించేందుకు ప్రభుత్వం చర్యలు

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 28 :**



దేశ రాజధాని నగరం ఢిల్లీని వాయు కాలుష్యం వేధిస్తోంది. ఉష్ణోగ్రతలు పడి పోతుండటం వల్ల గాలి నాణ్యత తగ్గిపోతోంది. వాయు కాలుష్య ప్రభావం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా కృత్రిమ వర్షం కురిపించే తొలి 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మేరకు గతంలోనే ఐఐటీ కాన్పూర్‌తో.. ఢిల్లీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఐదు ట్రయల్స్ నిర్వహిస్తారు. ఈ ప్రయోగానికి డీజీసీఏ కూడా అనుమతి ఇచ్చింది. అయితే ఈ ప్రక్రియ ద్వారా కాలుష్యం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. (మిగతా 2లో)

## తిరుమలలో మంచు దుప్పటి

### ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు



**తిరుమల, అక్టోబర్ 28 :**

మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. (మిగతా 2లో)

## రిజర్వాయర్ పరిశీలన

### జోరు వానలోనూ పలు ప్రాంతాలను పర్యవేక్షించిన మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 28 :**

వస్తున్న వరదల కారణంగా ప్రమాదకరంగా మారిన సర్వేపల్లి రిజర్వాయర్ కట్టను ఎమ్మెల్యే , మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిశీలిం చారు. మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షంలోనే పలు ప్రాంతలను ఆయన పర్యవేక్షించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా వుండాలని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మకం అనిపిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి రిజర్వాయర్ 25వేల ఎకరాలకు నీళ్లందించే కీలక జలవనరన్నారు. మొంథా తుపాను కారణంగా రిజర్వాయర్ కట్టవల్ల ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తగా ధృడంగా వుండేలా మరమ్మత్తులు (మిగతా 2లో)

# ఈ గండం నుంచి గట్టెక్కించు దేవుడా

- అర్ధరాత్రి వరకు తీవ్ర ప్రభావం
- గంటకు 90నుంచి 110 కిమీ వేగంతో గాలులు..
- గుడివాడ-విజయవాడ రహదారిలో నేలకొరిగిన వృక్షాలు..
- చిమ్మ చీకట్లోనే వృక్షాల తొలగింపు చర్యలు...
- ఒంగోలు, తీరప్రాంత గ్రామాల్లో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా..
- విశాఖపట్నంలో మొంథా భీబత్సం..
- అప్రమత్తంగా వుండాలని హెచ్చరిక
- అమరావతి వాతావరణశాఖ వెల్లడి

**అమరావతి, అక్టోబర్ 28 :**

సముద్రపు తీరంలో రక్కసి అలల ధాటి.. 110కిమీ వేగంతో వీస్తున్న గాలులు, జోరు వానలు, నేలకొరుగుతున్న భారీ వృక్షాలు, పొంగి పొర్లుతున్న కాలువలు, నదులు.. మొంథా తుఫాన్ ధాటికి రాష్ట్రంలోని తీర ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఈ గండం గట్టెంకించు దేవుడా అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇల్లూ, వాకిలీ అన్నీ వదిలిపెట్టి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. తీరం దాటిన తుపాను ఈ రాత్రికి ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందోనని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ఆందోళనకు గురవుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్లు వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. కాకినాడ-మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు. పూర్తిగా తీరం దాటడానికి 3-4 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు. కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేల కూలాయి. గుడివాడ - విజయవాడ ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన విపత్తు స్పందన / అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి (మిగతా 2లో)





# బీ ... అలర్ట్.. సీఎం సమీక్ష

(మొదటి పేజి (తరువాయి)



తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

(మొదటి పేజి (తరువాయి)

కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖేష్ సహానీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# మెడికల్ స్టోర్స్ తనిఖీలు

**బాలాజీ మెడికల్ ఫ్యాన్సీ స్టోర్స్ లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న రూ 1.40 లక్షలు విలువ చేసే మందులు సీజ్ ..డ్రగ్స్ ఏడి రవికుమార్ వెల్లడి..**



**పామిడి, అక్టోబర్ 28:**

ఔషద నియంత్రణశాఖ అధికారులు, అనంతపురం సీసీఎస్, పామిడి పోలీసులు అనంతపురం ఈగల్ సెల్ అధికారులు మంగళవారం పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రక్కనున్న బాలాజీ మెడికల్ ఫ్యాన్సీ స్టోర్స్ లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి నిబందనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న రూ.1.40 విలువ చేసే మందులను సీజ్ చేశారు. ఈసందర్భంగా డ్రగ్స్ ఏడి వీరకుమార్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ యువతను పెడద్రోవ పట్టించే మత్తు ఔషదాలు, అబార్షన్ కోసం వినియోగించే కిట్లను అదిక మొత్తంలో కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించామని వాటికి సంబందించిన బిల్లులు, కొనుగోలు విక్రయించిన రికార్డులను నిర్వాహకులు చూపించని కారణంగా సీజ్ చేసి స్వాదీన పరుచుకోవటం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మత్తు ఔషదాలు, అబార్షన్ కోసం వినియోగించే కిట్లను విక్రయిస్తున్న బాలాజీ మెడికల్ ఫ్యాన్సీ స్టోర్స్ నిర్వాహకుడిపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ 1940 ప్రకారం కేసు నమోదు చేయటం జరుగుతుందని, తదుపరి వీరు ఎక్కడ కొనుగోలు చేశారు.. ఎవరెవరికి విక్రయించారో.. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి కోర్టులో దాఖలు చేస్తామన్నారు. ఆన్ లైన్ లో చండీగర్, అహ్మదాబాద్, ఇండియా మార్ట్ వెబ్ సైట్ నుండి కొనుగోలు చేసినట్లు గుర్తించటం జరిగిందని వెల్లడించారు. యువత మత్తు మందులకు బానిస కావద్దని, భవిష్యత్తుకు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్‌కి సంబంధించిన సమాచారం, అనుమానాస్పద కార్యకళాపాలను గుర్తించినప్పుడు ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు అశోక్ రెడ్డి, మాధవి, పామిడి, సీసీఎస్ సిఐలు యుగంధర్, జయపాల్ రెడ్డి, ఈగల్ సెల్ సబ్ ఇన్‌స్పెక్టర్ హనుమంతు తనిఖీల్లో పాల్గొన్నారు.

# సుందిళ్ల వరకు నీళ్లు

(మొదటి పేజి (తరువాయి)

అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. తాగు సాగునీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకూడాదన్నారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరిం చారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవా ల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# దేశ రాజధానికి ఇదేం దుస్థితి

(మొదటి పేజి (తరువాయి)

సాధారణంగా కరువు లాంటి పరిస్థితులు నెలకొంటే.. కృత్రిమ వర్షం కురిపిస్తారు. కానీ దేశ రాజధాని ఢిల్లీలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఢిల్లీని తీవ్ర వాయు కాలుష్యం వేధిస్తోంది. దీపావళి అనంతరం పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. మంగళవారం దిల్లీలో వాయు నాణ్యత సూచీ 306గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. ఇది అత్యంత తీవ్రమైన కాలుష్య కేటగిరిలోకి వస్తుందని వెల్లడించింది. ఇటీవల ప్రపంచంలో అత్యంత దారుణమైన వాయు నాణ్యత ఉన్న నగరంగా ఢిల్లీ నిలిచింది. గత కొన్నేళ్లుగా ఢిల్లీలో గాలి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. చలికాలం వచ్చుదంటే.. రోజు రోజు గాలి నాణ్యత దిగజారుతోంది. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. స్థానికంగా కృత్రిమ వర్షం కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కృత్రిమ వర్షం కురిపించే 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియను విజయవతంగా పూర్తి చేశారు. ఐఐటీ కాన్పూర్ నుంచి బయల్దేరిన విమానం.. సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లింది. బురారి, ఉత్తర కరోల్ బాగ్, బోజ్‌పుర్, మయూర్ విహార్, సదక్‌పుర్ ప్రాంతాల్లో ఈ క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ ప్రక్రియ తర్వాత కొన్ని గంటల్లో వర్షం పడనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే వాతావరణంలో తేమ 50 శాతం ఉంటేనే వర్షాలను ప్రేరేపించవచ్చు. 20 శాతం కన్నా తక్కువ తేమ ఉంటే వర్షాలు కురవడం కష్టం అవుతుంది.

# రిజర్వాయర్ పరిశీలన

(మొదటి పేజి (తరువాయి)

చేయించామన్నారు. రిజర్వాయర్ కట్ట ప్రమాద కరంగా ఉందని చాలాకాలం నుంచి చెబు తున్నాం. 2019కి ముందే చంద్రబాబు నాయుడిని కట్ట మీదకుతీసుకొచ్చి చూపించాం. ఆయన పరిస్థితిని పరిశీలించి రిజర్వాయర్ ఆధునీకరణకు నిధులు మంజూరు చేశారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వ హయాంలో పనులను నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్ ప్రమాదకర పరిస్థితిలో ఉంది అన్నారు. ఆధునికీకరణ పనులు అత్యవసరంగా చేపట్టాలని ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరుకు సంబంధించి ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ వద్ద పెండింగ్ లో ఉంది. వైసీపీ హయాంలో ఏది అవసరమో,ఏది ఆలస్యంగా నైనా చేయవచ్చనే అంశాలను గుర్తించలేదు. డబ్బులు ఎక్కువగా మిగిలే పనులే చేశారన్నారు. రైతుల ప్రయోజ నాలు, ప్రజల అవసరాలు వారికి పట్టలేదన్నారు. తిరుమలమ్మ పాళెం వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 2019లోనే నిధులు మంజూరు చేయించి టెండర్లు పిలిచామన్నారు.

కాంట్రాక్టర్ అగ్రిమెంట్ పూర్తి చేసుకుని మెటీరియల్ తోలి పనులు ప్రారంభించే సమయంలో ప్రభుత్వం మారింది. వైసీపీ హయాంలో బ్రిడ్జి నిర్మాణం అడుగు ముందుకు పడలేదన్నారు. మనుబోలు మండలంలో 20 వేల ఎకరాలకు సాగునీరు అందించే దేగపూడి - బండేపల్లి కాలువను సైతం పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. తిరుమలమ్మ పాళెం హైలెవల్ బ్రిడ్జి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. దేగపూడి - బండేపల్లి కాలువదీ అదే పరిస్థితన్నారు. సోమశిల దక్షిణ కాలువను అమ్మవారిపాళెం చిన్న చెరువు వరకు పూర్తి చేశాం. ఇంకా అమ్మవారిపాళెం పెద్దచెరువు, ప్రభగిరిపట్నం, కందమూరు చెరువులకు నీళ్లు అందించాల్సివుందన్నారు. అక్కడ పనులను అర్థంతరంగా ఆపేశారు. ఇప్పుడు అన్ని పనులను రీస్టార్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీఎం చంద్రబాబు నాయుడు విశ్వసముద్ర పరిశ్రమ వద్దకు వచ్చినప్పుడు ఈ పెండింగ్ పనులకు సంబంధించి వినతులు సమర్పించానన్నారు. అన్ని పనులకు నిధులు సాధించుకుని పూర్తి చేస్తామనే నమ్మకం ఉంది నవంబర్ నెలలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

# ఈ గండం నుంచి గట్టెక్కించు దేవుడా

(మొదటి పేజి (తరువాయి)

చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. ముదినేపల్లి ప్రధాన రహదారిలో కూలిన వృక్షాలను గుడివాడ రూరల్ పోలీసులు తొలగించారు. ప్రకాశం జిల్లాలో తుపాను ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో ఒంగోలుతో పాటు తీర ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగులుప్పలపాడు మండలం చదలవాడ వద్ద రామన్న చెరువుకి గండి పడింది. ఒంగోలు - చీరాల రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వర్షాల ధాటికి సంతనూతలపాడు చెరువు నిండి అలుగు పారుతుంది. ఒంగోలు - చీమకుర్తి రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చెట్లు పడి, విద్యుత్ తీగలు తెగి, స్తంభాలు కూలిన ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పరిస్థితిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నిపివేసిన ప్రాంతాల్లో త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు.ం. విశాఖపట్నంలో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలుల కారణంగా భారీ చెట్లు, స్తంభాలు విరిగిపడ్డాయి. కుండపోత వర్షం కురవడంతో వైజాగ్ లోని సింధియా రోడ్డు నీట మునిగింది. కొన్ని చోట్ల రోడ్డుకి అడ్డంగా పడిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఒక ప్రాంతంలో కారుపై భారీ వృక్షం పడటంతో వాహనం ధ్వంసమైంది. కొన్ని ప్రదేశాల్లో భారీ ట్రాఫిక్ జామ్ అయింది. అధికారులు చెట్లను తొలగిన్నారు. భారీ వర్షాల కారణంగా విజయవాడ దుర్గగుడ ఘాట్ రోడ్డుని అధికారులు మూసివేశారు. కనకదుర్గ నగర్, లిఫ్ట్ మార్గం ద్వారా అమ్మవారిని దర్శించుకోవాలంటూ భక్తులకు అధికారులు సూచించారు.

తుఫాన్ ప్రభావంపై చంద్రబాబు సమీక్ష

మొంథా తుపాను ప్రభావంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో మంగళవారం మంత్రులు, పలు శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, అనిత, నారాయణ హాజరయ్యారు. తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. సహాయక చర్యలు, పునరావాసం, నష్టం అంచనా అంశాలపై దృష్టిపెట్టాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. డ్రోన్లతో ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని సూచించారు. వాగులు పొంగే అవకాశం ఉన్నచోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లుపడకుండా పర్యవేక్షణ ఉండా లని మార్గనిర్దేశర చేశారు. లంక గ్రామాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు త్వరితగతిన తరలించాలని సూచించారు తుపాను తీరం దాటిన తర్వాత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. పునరావాస శిబిరాల్లో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధికారులు - ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. అయితే, ఈరోజు అర్ధరాత్రి వరకు సచివాలయంలోనే సీఎం చంద్రబాబు ఉండనున్నారు. మొంథా తీవ్ర తుపాన్‌పై ఎప్పటికప్పుడు అధికారులతో చంద్రబాబు సమీక్షిస్తున్నారు. రెవెన్యూ, ఐటీ, హోంమంత్రి, అధికారులతో ఎప్పటికప్పుడూ మొంథా తుపాను వివరాలు తెలుసుకుంటున్నారు సీఎం చంద్రబాబు.

మొంథా తుపాన్ ప్రభావం 40 లక్షల మందిపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. ఎక్కడా ప్రజల ప్రాణాలకు ముప్పు ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు లోకేశ్, అనితలు స్పష్టం చేశారు. ఈ తుపాన్ ప్రభావం ఉన్న 1,320 గ్రామాల ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించామన్నారు. 1906 షెల్టర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించామని.. వాటిని షెల్టర్లుగా మార్చామని వివరించారు. ఈ విపత్తు సమయంలో 11 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.

మొంథా తుపాన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈకి వెళ్లక ముందు సమీక్ష నిర్వహించారని లోకేశ్, హోం మంత్రి అనిత తెలిపారు. ఈ తుపాన్ పై ఇప్పటి వరకు ఆయన 12 సార్లు సమీక్ష నిర్వహించారని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రులు లోకేశ్, అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ రాత్రి 11.30 గంటలకు ఈ తుపాన్ ల్యాండ్ ఫాల్ అవుతుందని తాము అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తుపాన్ దిశను బట్టి సిబ్బందిని మోహరించామన్నారు. గతంలో పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు సీపీడబ్ల్యూ బృందాలను ఏర్పాటు చేసి జనరేటర్లు సిద్ధం చేశామని మంత్రి నారా లోకేశ్ గుర్తు చేశారు. అలాగే సెల్ టవర్ల వద్ద జనరేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మంగళవారం రాత్రి అంతా ఆర్టీజీఎస్‌లో ఉండి తుపానును మానిటరింగ్ చేస్తామన్నారు. ఇక ప్రతి రెండు గంటలకు ఒకసారి సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తారని తెలిపారు. తుపాన్ తీరం దాటిన అనంతరం సహాయ, పునరావాస చర్యలను సకాలంలో నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీచ్‌లు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ల వద్దని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. తమకు సహకరించాలని ప్రజలకు మంత్రులు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి లోకేష్ ఆరా

(మొదటి పేజి (తరువాయి)

ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడి తుపాను పరిస్థితులపై ఆరా తీశారు.మొంథా తీవ్ర తుపానుగా మారిన నేపథ్యంలో ఈరోజు చాలా ముఖ్యమని, మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సాయం కావాలన్నా తమను సంప్రదించాలని శాసనసభ్యులకు సూచించారు. సంక్షోభ సమయంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రజలు, అధికారులు సమన్వయంతో వుండేలాగా చూడాలన్నారు. డ్రెయిన్లు పొంగి ప్రవహించకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు లోకేష్‌కు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వివరించారు. అలర్ట్స్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా ప్రతి రెండు గంటలకోసారి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

# హైకోర్టు మధ్యంతర స్టే

(మొదటి పేజి (తరువాయి)

ఆర్‌ఎస్ఎస్ కార్యకాలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి చేస్తూ కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో సిద్ధరామయ్య ప్రభుత్వానికి కర్ణాటక హైకోర్టులో చుక్కెదురైంది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలును నిలిపివేసింది. ఈ మేరకు జస్టిస్ నాగప్రసన్న నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం మంగళవారం మధ్యంతర స్టే విధించింది. ఈ వ్యవహారంపై తదుపరి విచారణను నవంబరు 17వ తేదీకి వాయిదా వేసింది.మరోవైపు, ఆర్‌ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తైన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు రావడంపై తీవ్ర వివాదం నెలకొంది. రాష్ట్రంలో ఆరెస్సెస్‌ను నిషేధించడమే లక్ష్యంగా కర్ణాటక కాంగ్రెస్ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఓ సంస్థ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రైవేటు సంస్థల హక్కులను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని పిటిషన్‌లో ఆరోపణలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం.. ప్రస్తుతానికి ఆ ఉత్తర్వులపై స్టే విధించింది.

# తిరుమలలో మంచు దుప్పటి

(మొదటి పేజి (తరువాయి)

తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు.పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.

# పోలీసుల రక్తదానం శిబిరం

**పుట్టపర్తి, అక్టోబర్ 28:**




జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో ఏఆర్ జిల్లా పోలీస్ శాఖ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆరై లు వలి, మహేష్, రవికుమార్ లు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్ సొసైటీ, హిందూపురం బ్లడ్ బ్యాంక్ సెంటర్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో పోలీస్ సిబ్బంది, సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని సమీక్షించి పోలీసు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో హర్షనీయమన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డి.ఎస్.పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ గారితో పాటు, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు ,ఆరైలు వలి ,మహేష్, రవికుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ విశ్వనాథ్ ట్రెజరర్ శివ శంకర్ రెడ్డి , మల్లికార్జున, డాక్టర్లు ప్రణయ్, రిషిత, ఆర్‌ఎస్ఐలు వీరన్న ,వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, ప్రసాద్, కోఆర్డినేటర్ రమేష్ హిందూపురం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.









# ఆకర్షణ మోజులో పడి బంగారు భవిష్యత్తును దూరం చేసుకోవద్దు

## ఈగల్ సెల్ నోడల్ ఆఫీసర్, సీసీఎస్ సిఐ జయపాల్ రెడ్డి, సిఐ యుగంధర్..



గంజాయి, డ్రగ్స్, ప్రమాదాలు, యువత భవిష్యత్తు భద్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పామిడి, అక్టోబర్ 28:**
విద్యార్థులు ఆకర్షణ మోజులో పడి బంగారు భవిష్యత్తును దూరం చేసుకోవద్దని అనంతపురం ఈగల్ సెల్ నోడల్ ఆఫీసర్ సిఐ జయపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈగల్ సెల్ ఐజిపి రవికృష్ణ, జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు అనంతపురం ఈగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం గంజాయి, డ్రగ్స్, ప్రమాదాలు, యువత భవిష్యత్తు భద్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనె ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఈక్రమంలో వారంతా తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా లక్ష్యసాధన దిశగా పయనించాలని సూచించారు. పామిడి సిఐ యుగంధర్ మాట్లాడుతూ అక్రమార్కులు విద్యార్థి దశ నుండే విద్యార్థులకు మత్తు పదార్థాలను అలవాటు చేసి దనార్జనే ద్యేయంగా వ్యవహరిస్తున్నారని, మాదక ద్రవ్యాల వాడటం ద్వార యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని సరదాగ మొదలయ్యే అలవాటుతో చివరికి బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. అనంతపురం ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకై ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందంటూ ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ రవాణా, నిల్వ, వినియోగం, విక్రయానికి విధించే శిక్షలను వివరించారు. డ్రగ్స్‌కి సంబంధించిన సమాచారం, అనుమానాస్పద కార్యకళాపాలను గుర్తించినప్పుడు ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ముద్రించిన పోస్టర్లను అవిష్కరిస్తూ డ్రగ్స్ వద్దు బ్రో.. జీవితాన్ని ప్రేమించండి.. భవిష్యత్తును కాపాడుకోండి అంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఇదిలావుండగా పోలీసుస్టేషన్ లో డ్రగ్స్ ఏడి వీరకుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు అశోక్ రెడ్డి, మాధవి, పామిడి, సీసీఎస్ సిఐలు యుగంధర్, జయపాల్ రెడ్డి, ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మెడికల్ షాపు యజమానులకు డ్రగ్స్ పై అవగాహన కౌన్సిలింగ్ నిర్వహించి ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ వాడకం, విక్రయం నిబంధనలను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ అక్కులన్న, అద్యాపకులు నారాయణరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, మెడికల్ షాపుల యజమానులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




డ్రగ్స్ వాడకం, విక్రయం నిబంధనలను వివరిస్తున్న దృశ్యం

# ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి నది

## పరిశీలించిన తహసిల్దార్, ఏఎస్ఐ... నదిలో ఈతకు వెళితే చర్యలు..

**బెళుగుప్ప, అక్టోబర్ 28:**
బెళుగుప్ప మండలంలో గుండ్లపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి నది ప్రవాహాన్ని మంగళవారం తహసీల్దార్ అనిల్ కుమార్, ఏఎస్ఐ రామదాసు పరిశీలించారు. బిటిపి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో నాలుగు గేట్ల ద్వారా నీటిని క్రింది భాగంలో ఉన్న వేదవతి నదికి వదిలారు. దీంతో నీటి ఉధృతి ఉధృతంగా ఉంది. బెళుగుప్ప మండలంలోని వేదవతి నది పరివాహక గ్రామాలైన నరసాపురం, రమినేపల్లి,గుండ్లపల్లి, శ్రీరాంగాపురం, బూదివర్తి గ్రామాల ప్రజలు నదీ పరివాహక ప్రాంతంలోకి ఎవరు వెళ్లారాదని, పశువులను కూడా వెళ్ళనివ్వకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈతకు ఎవరూ వెళ్లరాదని తహసిల్దార్ అనిల్ కుమార్, ఏఎస్ఐ రామదాసు, ప్రజలను అప్రమత్తం చేశారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడం వలన గుండ్లపల్లి సమీపంలోని పాత బ్రిడ్జి పై రాకపోకలు జరగకుండా రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.




గుండ్లపల్లి వద్ద వేదవతి ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్ అనిల్ కుమార్



గుండ్లపల్లి పాత బ్రిడ్జి పై రాకపోకలను నిలిపివేసి,ప్రజలను అప్రమత్తం చేస్తున్న ఏఎస్ఐ రామదాసు



మండల స్థాయిలో అండర్-17 కబడ్డీ బాలుర విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు
అండర్--17 కబడ్డీ బాలుర విభాగంలో డివిజినల్ లెవెల్‌కు ఎంపికైన బెలుగుప్ప మండలం జట్టు

# డివిజనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన బాలురు, బాలికల జట్లు

## మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి..

**బెళుగుప్ప, అక్టోబర్ 28:**
బెళుగుప్ప మండలం పరిధిలోని వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, అండర్-17 బాల బాలికల మండల స్థాయి కబడ్డీ పోటీల ఎంపికలు ఉత్సాహంగా జరిగాయని స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 7 పాఠశాలలు పాల్గొన్నాయి. అండర్-14 కబడ్డీ బాలుర విభాగంలో కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానం, అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండో స్థానం,బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడవ స్థానం నిలువగా అండర్ -17 బాలుర విభాగంలో వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదట స్థానం,బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండవ స్థానం, కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడవ స్థానంలోను అండర్ -14 బాలికల విభాగంలో కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం,కోనంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల తృతీయ స్థానం సాధించాయి. ఈ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కబడ్డీ అండర్ -14,17 బాలుర, బాలికల జట్లను ఎంపిక చేసి బెళుగుప్ప మండలం నుండి కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ లో త్వరలో జరిగే పోటీలకు అర్హత సాధించి పాల్గొంటారన్నారు. గెలుపొందిన మరియు ఎంపికైన జట్లను ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వివేకానంద, హనుమంతప్ప,శ్రీరాములు, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి, పిడి రాఘవేంద్ర, ఉపాధ్యాయులు నాగరాజు, నరేష్ , సూర్యనారాయణ,పిడి కోటప్ప పిఈటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొని, గెలుపొందిన జట్లను అభినందించి డివిజనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మండలం ప్రథమ స్థానం సాధించాలని వారు ఆకాంక్షించారు.



అండర్--14 బాలికల విభాగంలో డివిజనల్ లెవెల్‌కు ఎంపికైన బెలుగుప్ప మండలం జట్టు



అండర్--14 కబడ్డీ బాలుర విభాగంలో డివిజనల్ లెవెల్‌కు ఎంపికైన బెలుగుప్ప మండలం జట్టు. అండర్--17 కబడ్డీ బెలుగుప్ప మండల స్థాయిలో విజేతగా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంకటాద్రి పల్లి బాలుర జట్టు

# ఆధార్ అప్‌డేట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**గుత్తి, అక్టోబర్ 28:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆధార్ అప్‌డేట్‌కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా అన్నారు, మంగళవారం గుత్తి టౌన్‌లోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో ఆధార్ అప్‌డేట్ నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ బి.జబ్బార్ ఆధార్ అప్‌డేట్ సెంటర్లను పరిశీలించారు. ఈనెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు పాఠశాలలో ప్రత్యేక ఆధార్ కేంద్రర సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఆధార్ అప్‌డేట్ సెంటర్లను పరిశీలిస్తున్న గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా



ఆధార్ అప్‌డేట్ సెంటర్లను పరిశీలిస్తున్న గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా

# ఆలయం ఎదుట త్రిశూలం తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**తాడిపత్రి, అక్టోబర్ 28:**
స్థానిక ఏటి సందు వీధిలోని పురాతన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం ఎదుట ప్రతిష్ఠించిన త్రిశూలంను లాగి, విరగ్గొటి పడవేసిన రంగనాథపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు సుబ్బయ్య, సుబ్రమణ్యం, గణేష్, శ్రీనివాసులు, నాగరాజులు మంగళవారం పట్టణ సీఐ ఆరోహణరావుకు ఫిర్యాదు చేశారు. ఈనెల 27న సాయంత్రం ఆలయ కమిటీ సభ్యులలు పెద్దమ్మ గుడి వద్ద హుండీ లెక్కింపు చేస్తున్న సమయంలో పెద్దమ్మ గుడి వీధిలో నివశిస్తున్న రంగనాథ వచ్చి ఆలయ కమిటీ సభ్యులపై దుర్భాషణలు చేసి, దాతలు సమర్పించిన 13 వేల రూపాయల విలువగల, ఆలయం ఎదుట ప్రతిష్టించిన అమ్మవారి త్రిశూలం అడ్డంగా ఉందని బలవంతంగా లాగి, విరగ్గొటి పడవేశాదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తక్షణం స్పందించిన సీఐ ఆరోహణ రావు ఎస్ఐ చిన్న గౌస్‌ను సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించనున్నారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద విరిగి పడివున్న త్రిశూలం పరిశీలించిన ఎస్ఐ చిన్న గౌస్ త్రిశూలం తొలగించిన రంగనాథ్ ని అదుపులోకి తీసుకున్నారు. రంగనాథపై కేసు నమోదు చేసి, బైండోవర్ చేస్తున్నామని ఎస్ఐ చిన్న గౌస్ తెలిపారు.



శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద విచారణ చేస్తున్న ఎస్ఐ చిన్నగౌస్

# మండల స్థాయి క్రీడా పోటీల పరిశీలన

## మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ..

**గుత్తి, అక్టోబర్ 28:**
గుత్తి మున్సిపాలిటీలో గత రెండు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు, ఎంపిక కార్యక్రమం రెండవ రోజున మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపల్ కమిషనర్ మియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో విద్యార్థుల ప్రతిభను గుర్తించి భవిష్యత్తులో క్రీడా విభాగంలో కూడా విద్యార్థులు, విద్యార్థినులు మంచి స్థాయిలో ఉండాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పలు క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడా నిర్వాహకులు పుష్పరాజ్, సరోజ, శ్యామల, పి.ఈ.టిలు సీప్రియాన్, ఆనంద్, కాంచన, దాదాఖలందర్, కృష్ణ, తులసి, ప్రసాద్ మరియు స్కూల్ల ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్ల సిబ్బంది మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నిర్వాహకులను అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా



విజేతలకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా

# సిద్ధలాపురంలో భాగవత సప్తాహం

**అనంతపురం రూరల్ , అక్టోబర్ 28 :**
బుక్కరాయసముద్రం మండలం సిద్ధలాపురం గ్రామంలో రెండవ రోజు భాగవత సప్తాహం ఘనంగా జరిగింది. పలు ప్రదేశాల నుంచి భాగవత ఉపన్యాసకులు ఈ కార్యక్రమానికి హాజరై భాగవత పఠణ శ్రవణ యజ్ఞంలో పాల్గొని పఠణం గావించారు. గ్రామ ప్రజలు భాగవత శ్రవణంలో పాల్గొన్నారు. నార్పల శ్రీ తిక్కయ్య స్వామి భాగవత సమాజం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది



భాగవత సప్తాహంలో ఉపన్యాసకుల పఠనం



టిడిపి నాయకులను సన్మానించిన స్థానిక హమాలీ యూనియన్ నాయకులు

# హమాలీల హనుమాన్ షెల్టర్ ప్రారంభం

**గుత్తి, అక్టోబర్ 28:**
గుత్తి పట్టణం పత్తికొండ రోడ్డులోని హమాలీల హనుమాన్ షెడ్డును మంగళవారం గుత్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. గుత్తి తెలుగుదేశం పార్టీ నాయకులు హమాలీలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మరియు గుమ్మనూరు జయరాం కుటుంబానికి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు గుత్తి మండల టిడిపి నాయకులు జక్కల చెరువు ప్రతాప్ చికెన్ సీనా ఎర్రగుడి రమేష్ కు చెందిన ప్రముఖ న్యాయవాది సోమశేఖర్, రాజా నాగరాజు ఈశ్వరయ్య కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్‌ను వినియోగించుకోండి

## రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ..

**తాడిపత్రి అక్టోబర్ 28:**
పోలీస్ అమరవీరుల వారోత్సవంలో భాగముగా బ్లడ్ డొనేషన్ క్యాంపు, ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మంగళవారం రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవంలో భాగంగా ఈనెల 29న తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని, ఇందులో తాడిపత్రి సబ్ డివిజన్ కి చెందిన పోలీస్ అధికారులు, ప్రజలు పాల్గొనవచ్చునని సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ టీమ్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తారని తెలిపారు. అల్ట్రాటెక్ సిమెంట్ టీమ్ అఫ్ డాక్టర్స్ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారని తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో షుగర్, బీ.పీ, ఈ.సీ.జీ, సీ.బీ.సీ టెస్ట్స్, జెనరల్ చెకప్ ఉచితంగా చేస్తారని, ఈ అవకాశాన్ని తాడిపత్రి సబ్ డివిజన్ పోలీసులు, అధికారులు, ప్రజలు అందరూ వినియోగించు కోవాలని కోరారు.



# వికసిత ఆంధ్రప్రదేశ్‌పై వ్యాసరచన పోటీలు

**ఆత్మకూరు, అక్టోబర్ 28:**
ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత దేశంలో వికసిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రజాభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న చట్టాలు, తయారు చేసిన, చేస్తున్న ప్రణాళికలు, చట్ట సభలు , స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు పాలనావిధానాలపైన, భారత రాజ్యాంగ నిర్మాణం, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర మొదలైన వాటిలో మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కు వ్యాస రచన, వక్తృత్వ , క్విజ్ పోటీలు నిర్వహన జరిగింది. వ్యాస రచన లో జాహ్నవి, వక్తృత్వంలో కృష్ణసాయి, క్విజ్ లో ప్రసన్న లక్ష్మీ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓలు నరసింహారెడ్డి ,రామాంజనేయులు. పాఠశాల హెచ్ ఎం పి .లక్ష్మీదేవి, వివిధ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న విద్యార్థి

# చాగల్లు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

**తాడిపత్రి, అక్టోబర్ 28:**
పెద్దపప్పూరు మండలంలోని చాగల్లు రిజర్వాయర్ నుంచి 600 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి మంగళవారం అధికారులు విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా చాగల్లు రిజర్వాయర్ కు నీటి ప్రవాహం పెరగటం తో అధికారులు 600 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. కావున పెన్నా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా దిగువ ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.



చాగల్లు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల ఏసిన దృశ్యం



యూరియా బస్తాలను గోడౌన్‌లోకి తరలిస్తున్న దృశ్యం

# సింగిల్ విండో కార్యాలయానికి చేరిన యూరియా

*సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, డైరెక్టర్ శివప్ప.*

**అగళి, అక్టోబర్ 28 :** అగళి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( సింగల్ విండో సొసైటీ) కార్యాలయానికి మంగళవారం 12.6 టన్నుల యూరియా ప్రభుత్వం నుండి రావడం జరిగిందని ఇందులో భాగంగా 280బ్యాగులు రైతులకు సజావుగా పంపిణీ చెయ్యొచ్చని అలాగే టార్పాలిన్ లు కూడా అందుబాటులో ఉన్నాయని సింగల్ విండో అధ్యక్షులు కుమార స్వామి,డైరెక్టర్ శివప్ప పేర్కొన్నారు. ఆసక్తి కల రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ పొలం పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని సింగల్ విండో కార్యాలయ సిబ్బందిని సంప్రదించి వాటి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయవచ్చునని అన్నారు. అలాగే మండలంలోని అన్ని పంచాయతీలకు అవసరం మేర యూరియా పంపిణీ చేస్తామని ఎవరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. రైతులకు కావలసిన డి ఏ పి, కాంప్లెక్స్,వాటర్ సాలిబుల్ ఎరువులు పశువుల దాణ,త్వరలో అందుబాటులో ఉంచుతామని అన్నారు.


# ముదిగుబ్బ - పులివెందుల మధ్య రాకపోకలు బంద్

**ముదిగుబ్బ, అక్టోబర్ 28** మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు ముదిగుబ్బ - పులివెందల మధ్య రాకపోకలను అధికారులు నిలిపివేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పైతట్టు ప్రాంతాల నుండి వైవిఆర్ ప్రాజెక్టులోకి వర్షపు నీరు వచ్చి చేరుతోంది. ఈ కారణంగా అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తడం జరిగింది. దీంతో ప్రాజెక్టు గేట్లు నుండి వస్తున్న నీరు దొరిగల్లు వద్ద బ్రిడ్జిపై ఉధృతంగా ప్రవహిస్తోంది. రాత్రి 8 గంటల అనంతరం అధికారులు గేట్ల ఎత్తు మరింత పెంచి నీటిని కిందికి వదలనున్నారు. దీంతో నీటి ఉధృతి మరింత పెరగనున్న దృష్ట్యా రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అంతకుమునుపే గ్రామాల్లో ప్రజలకు తుఫాన్ పైన, అవగాహన కల్పించి, ప్రాజెక్టు నీరు రానున్నదృష్ట వాగులు వంకలు చెక్ డ్యాముల వైపు ఎవరూ వెళ్ళకండి అని మద్దిలేటి వైపు అసలు పోకూడదని సూచించారు. రెవెన్యూ సిబ్బంది, పోలీసులు దురుగల్లు బ్రిడ్జి వద్ద పహార కాస్తున్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ విషయంలో జాగ్రత్తలు పాటించాలి

**విద్యుత్ అధికారులు..**

**అగళి, అక్టోబర్ 28 :** వర్షాకాలంలో విద్యుత్ విషయంలో ప్రజలు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు మండలం విద్యుత్ లైన్మెన్ లు చంద్రప్ప, ఉమాపతి, నరసింహమూర్తి, తిప్పేస్వామి అన్నారు. ఈ మేరకు వారు పలు సూచనలు తెలిపారు. వర్షాల సమయంలో తెగిన తీగలకు పడిపోయిన స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లకు ఎల్లప్పుడూ కరెంటు ఉన్నట్లుగా పరిగణించి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.మీ భద్రత మా బాధ్యత అనే విషయాన్ని మరవకూడదని ప్రతి ఒక్కరూ తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు మరి ఏమైనా జరిగితే విద్యుత్ అధికారులపై నిందలు వేయడం మంచిది కాదని ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు



# పంచాయతీ ఆదాయ వనరులు పెంచుకునేందుకు శిక్షణ

**ముదిగుబ్బ, అక్టోబర్ 28:** గ్రామపంచాయతీలకు 15 ఫైనాన్స్ నిధులే గాక సొంత నిధులు (ఆదాయ వనరులు) సమీకరించుకునేందుకు ప్రభుత్వ ఆదేశాలతో తనకి ఎంపీడీవో కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ తరగతులను ఎంపీడీవో నసీమా మంగళవారం ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమానికి సర్పంచులు, సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. తహసిల్దార్ నారాయణస్వామి, డిప్యూటీ ఎంపీడీవో దివాకర్ పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. ఇంటి పన్నులు, నీటి పన్నులు, గృహాల మంజూరు, వెంచర్ల అప్రూవల్ వంటి వాటి సిస్తులు ఎప్పటికప్పుడు తప్పక వసూలు చేయాలని వారికి సూచించారు. వచ్చిన పన్నుల మొత్తంతో గ్రామాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలుపుతూ ప్రజలను భాగస్వాములు చేసుకోవాలని అధికారులు శిక్షణ తరగతుల్లో వివరించారు. ప్రజలు సూచించిన అభివృద్ధి పనులకె పంచాయతీ నిధులు ఖర్చు చేయాలని తెలిపారు.

# నిద్రగట్టలో వైకాపా కోటి సంతకాల కార్యక్రమం

## నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఈరలకప్ప. .

**అమరాపురం, అక్టోబర్ 28:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామంలో మంగళవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వైకాపా మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమంలో అమరాపురం మండలం నాయకులు, స్థానిక కార్యకర్తలతో కలిసి సంతకాలు సేకరించినట్లు నిద్ర గట్ట పంచాయతీ వైకాపా సీరియల్ నాయకులు నటరాజ్ తెలిపారు. ఇంటింటికి వెళ్లి పలువురితో సంతకాలు సేకరించడం జరిగినది. ఈ సందర్భంగా నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర బీసీ. సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, మండల్ కన్వీనర్ త్రిలోక్‌నాథ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2 సంవత్సరాలు ప్రపంచాన్ని పట్టిపీడించిన కరోనా వ్యాధితో ప్రపంచమంతా సంక్షోభంలో ఉన్నా కూడా రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ఆ సమయంలోనే ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను మంజూరు చేసి అందులో 5 కళాశాలను పూర్తిచేసి వాటిని ప్రారంభించి. పులివెందుల కళాశాల పూర్తి కావడంతో కేంద్ర ప్రభుత్వం కళాశాల నడపడానికి 50 సీట్లను కూడా మంజూరు చేయడం జరిగినది. కానీ ఇప్పటి కూటమి ప్రభుత్వం వాటిని ప్రారంభించకుండా అడ్డుకొని రాష్ట్రంలోని పేదలకు వైద్య విద్యను అందకుండా ప్రైవేటీకరణ చేస్తుందని పేద ప్రజల పట్ల ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , ఎంపీపీ ఈరన్న, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న, హేమావతి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, బి డి నరసింహారాజు, రాజేష్, గోవర్ధన్, నారాయణప్ప ప్రసాద్, భీమ్రాజు,ఊదుగురు తిప్పేస్వామి, నాగరాజు స్థానిక సీనియర్ నాయకులు ఈరన్న, మంజునాథ్, నటరాజు, గుజ్జారప్ప, కాంతరాజు, అశోక్, రవి, స్వామి, టైలర్ మంజునాథ్,హనుమంతరాయప్ప, చిక్క నరసప్ప, లక్ష్మణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నిద్ర గట్ట గ్రామంలో కోటి సంతకాల కోసం పర్యటిస్తున్న నియోజకవర్గం సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతరాజు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్



మాట్లాడుతున్న సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతా రాజు



ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్న దృశ్యం ఇంటింటా సంతకాల సేకరణ చేస్తున్న వైయస్సార్ సిపి నాయకులు నిద్ర గట్ట గ్రామంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు

# రెడ్డప్ప రెడ్డికి ఘన నివాళులు

**తనకల్లు, అక్టోబర్ 28:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డికి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. తనకల్లు మండల పరిధిలోని పరాకువాండ్లపల్లిలో రెడ్డప్ప రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కాంగ్రెస్ నేతలు రఘువీరా రెడ్డిత, వైకాపా నేత అనంత వెంకట రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తార్ చాంద్ బాషా, వైసీపీ కదిరి సమన్వయకర్త మబ్బుల్ బాష నాయకులు కార్యకర్తలు నివాళు లర్పించారు.



రెడ్డప్ప రెడ్డికి ఘన నివాళులర్పిస్తున్న నాయకులు




రెడ్డప్ప రెడ్డికి ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటప్రసాద్

# వైభవంగా శ్రీ మారికాంబ దేవి విగ్రహ ప్రతిష్ఠ

**అమరాపురం, అక్టోబర్ 28:** మండల పరిధిలో వీరాపురం గ్రామంలో శ్రీ మారికాంబా దేవి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేద పండితులచే శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ, అభిషేకం, కుంకుమార్చన, హెూమం వివిధ రకాల పూజలు జరిపారు. శ్రీ మారికాంబ దేవికి పూలతో అలంకరణ చేసి వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ మారికాంబ దేవి విగ్రహ ప్రతిష్టాపనకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.



శ్రీ మారికాంబా దేవి విగ్రహ ప్రతిష్ఠ చేసిన దృశ్యం పూజల్లో పాల్గొన్న భక్తులు



శ్రీ మారికాంబ దేవి పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

# ఎస్సీల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ఏ సమస్య ఉన్నా అధికారులు తక్షణమే పరిష్కరించాలి
## ఎస్సీ వెల్ఫేర్ కమిటీ పర్యటన..
## అధికారులతో భేటీ..

**రోళ్ల, అక్టోబర్ 28:** రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలు ఎవరూ సమస్యల్లో మగ్గిపోకూడదని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేందుకు ఏపీ లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీని ఏర్పాటు చేశారని కమిటీ చైర్మన్, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. అనంతపురం జిల్లాలో ఏపీ లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ మంగళవారం పర్యటించింది. ఈ సందర్భంగా అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎస్సీ సామాజికవర్గం సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజాసమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) నిర్వహించారు. కమిటీ చైర్మన్ వర్ల కుమార్ రాజా పలువురు ఎస్సీ ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకుని, ఆ సమస్యలను పరిష్కరించాల్సిన సదరు అధికారులకు సమస్యలను వివరించారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషణ్ కుమార్, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొని ప్రజల వద్ద వినతులు స్వీకరించారు. దళితులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరించడమే ఈ కమిటీ పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. గ్రీవెన్స్ అనంతరం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏపీ లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో జిల్లాలో ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. షెడ్యూల్డ్ కులాల ప్రజల సంరక్షణ కోసం పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై ఎస్పీని ఆరా తీశారు. జిల్లా ఎస్పీ ఎస్సీల సమస్యల పరిష్కారం, వారి సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలపై కమిటీకి వివరాలు అందించారు. వివిధ శాఖల అధికారులు తమ దృష్టికి వచ్చిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికలను కమిటీకి అందజేశారు. ఎస్సీల అభ్యున్నతి కోసం ఎం.ఎస్.ఎం.ఈ లకు అందించాల్సిన ప్రోత్సాహకాలు, దానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ చైర్మన్ సభ్యులు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్సీలకు సొంత ఇళ్ల స్థలాలు, సొంత ఇళ్లు ఉన్నాయా, లేదా? అనే అంశాలపై అధికారులు సచివాలయాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ప్రజల వద్ద నుండి తమ తమ అవసరాలను అడిగి తెలుసుకోవాలని ఆదేశించారు. సొంతిల్లు, సొంతింటి స్థలం లేని వారి వివరాలు తీసుకోవాలని, తదనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. బేడ, బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చే అంశం, ఆర్డీటీ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్, ఎస్కే యూనివర్శిటీలో బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్ సమస్యలు, ఎస్సీ కాలనీల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పాఠశాల భవనాల ఏర్పాటు, విదేశీవిద్య పథకం అమలు వంటి అంశాలపై అధికారులకు కమిటీ పలు సూచనలు చేసింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు పనిచేయాలని, చట్టానికి సంబంధించి మండలాలు, జిల్లాల స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు సక్రమంగా నిర్వహించాలని కమిటీ అధికారులను ఆదేశించింది. కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వర్ల రామయ్య

# మద్దిలేరు వైపు వెళ్లవద్దు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
## తహసీల్దార్ నారాయణస్వామి..
## సిఐ శివరాముడు..

**ముదిగుబ్బ, అక్టోబర్ 28:** మొంథా తుఫాన్ ప్రభావం బుధవారం కొనసాగనుంది. ఈ నేపథ్యంలో అధికారులు గ్రామాల కెళ్ళి ప్రజలను మంగళవారం అప్రమత్తం చేశారు. అవసరం ఉంటేనే తప్ప బయటకు వెళ్లవద్దని ముదిగుబ్బ తహసీల్దార్ నారాయణస్వామి, సిఐ శివరాముడు సూచించారు. వీరి నేతృత్వంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాలను సందర్శించారు. నాగలగుబ్బల, నక్కలపల్లి, అడవి బ్రాహ్మణపల్లి, ఏబిపల్లితాండా, ఇందుకూరు, మర్తాడు తదితర గ్రామాల్లో తుఫాను తీవ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షం తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని తెలియజేస్తూ, ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ముదిగుబ్బ మండలానికి పైతట్టు ఉన్న ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వైవిఆర్ (యోగివేమన) జలాశయానికి మద్దిలేరు వాగు ద్వారా పెద్ద ఎత్తున నీరు చేరుతోందని, నీటి మట్టం పెరగడంతో జలాశయ గేట్లు ఎత్తినట్లు అధికారులు తెలిపారు. మద్దిలేరు పరిసరాల్లోని చెరువులు, వాగులు, వంకలు, చెక్‌డ్యాములు నిండుకొని ఉన్నాయని నీరు అధికంగా ఉన్న ప్రాంతాలలో సమీపంలోకి ఎవరు వెళ్ళకండి అని సూచించారు.

### ప్రమాద ప్రాంతాలకు వెళ్లవద్దు ...

ప్రాజెక్టు నీరు అధిక వేగంతో ప్రవహిస్తున్నందున చిన్నారులు, యువత వాగులు, చెరువులు, వంకలు, చెక్ డ్యాంల వైపు వెళ్లకుండా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. నీటి ప్రవాహం అంచనా వేయలేని స్థాయిలో ఉందని, ఆ ప్రాంతాల్లో ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం, ఆటపాటల కోసం వెళ్లడం వంటి చర్యలు ప్రమాదకరమని హెచ్చరించారు.



ప్రజలకు సూచనలు ఇస్తున్న తహసీల్దార్ నారాయణస్వామి, సిఐ శివరాముడు

### పాత ఇళ్ళు, మట్టి మిద్దెల్లో ఉన్నవారికి సూచనలు ...

రాత్రివేళ తుఫాన్ తీవ్రత మరింత పెరగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించడంతో, పాత ఇళ్ళ, మట్టి మిద్దెల్లోలో, బలహీనమైన గోడలతో ఉన్న కొట్టాలలో నివసించే వారు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. అవసరమైతే గ్రామస్థాయి అధికారుల సూచనల మేరకు పాఠశాలలు లేదా ప్రభుత్వ భవనాల్లో తాత్కాలిక నివాసం ఏర్పరుచుకోవాలని సూచించారు. తుఫాన్ సమయంలో విద్యుత్ తీగలు, ఫోల్స్, చెట్లు పక్కన ఉండకండని అత్యవసర సమయాల్లో 100 లేదా స్థానిక అధికారులకు సంప్రదించాలని సూచించారు.

## పంటల సంరక్షణలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఏవో సుచరిత ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 28 :**
మొంథా తుఫాను నేపథ్యంలో కురుస్తున్న అధిక వర్షాలకు పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాల రైతులు తమ పంటల సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సుచరిత సూచించారు. మంగళవారం పెద్దకడబూరులోని వ్యవసాయ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లోని వరి, పత్తి మరియు ఇతర పంటల సంరక్షణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల కారణంగా రైతులు పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి నీటిని వేంటనే తొలగించాలన్నారు. తర్వాత గింజ రంగు మారకుండా, పొడ



తెగులు రాకుండా ఎకరానికి ప్రొఫికొనజోల్ 25 ఈసీ 200 ఎంఎల్ లేదా వెంక్సాకొనజోల్ 5 ఎస్పీ 400 ఎంఎల్ పిచికారీ చేసుకోవాలన్నారు. తుఫాను కారణంగా మూడు రోజులు పత్తి తీయడం చేయరాదన్నారు. ఒకవేళ చేసిన తడి పత్తిని బాగా ఆరబెట్టిన తర్వాతనే మార్కెట్ కు తరలిస్తే మంచి గిట్టుబాటు ధర రైతుకు అందుతుందని తెలిపారు. పత్తి తీయడం కూడా ఉదయం 10 గంటల తర్వాత లేదా బాగా ఎండ కాసిన టైంలోనే తీసుకోవాలన్నారు. ఆకుపచ్చ, కాయకుళ్ళు తెగులు నివారణకు మంకోజెబ్ 3 గ్రాములు లీటరు నీటికి, కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి మార్చి, మార్చి పిచికారి చేయాలన్నారు . ఆకుపచ్చ తెగులు మాత్రమే గమనిస్తే ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, కాయలు రాలితే నాఫ్టాలిన్ అసిటిక్ యుసిడ్ ప్లానోఫిక్స్ 0.25 మి.లి. లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలని కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పోలీసు శాఖ హెచ్చరిక..

**పెద్దకడబూరు, అక్టోబర్ 28 :**
మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐలు శివరాములు, ఆనంద్ హెచ్చరించారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డిలో ఏఎస్ఐ శివరాములు, పెద్దకడబూరు గ్రామంలో ఏఎస్ఐ ఆనంద్ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో భారీ వర్షాల కారణంగా మట్టి మిద్దెలలో నివాసం ఉన్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రహదారులలో వర్షం నీరు నిల్వ ఉంటుందని, వాహనాలలో అతి జాగ్రత్తగా ప్రయాణించాలని తెలిపారు. చెట్ల కిందకి వెళ్లొద్దని, తుఫాను కారణంగా ఈదురు గాలులకు చెట్లు నేలకూలే అవకాశం ఉందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు అతి వేగంగా వెళ్లొద్దన్నారు. తడిసి విద్యుత్ స్తంభాలు, తెగిన విద్యుత్ తీగల వద్దకు వెళ్లొద్దని తెలిపారు.



బాపులదొడ్డిలో మాట్లాడుతున్న ఏఎస్ఐ శివరాములు



పెద్దకడబూరులో మాట్లాడుతున్న ఏఎస్ఐ ఆనంద్

## 30 నుండి కోసిగి మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోళ్లు

### కోసిగి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సారెడ్డి..

**కోసిగి, అక్టోబర్ 28:**
కోసిగి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మంత్రాలయం ,పెద్దకడబూరు కోసిగి కౌతాళం మండలాలకు పత్తి రైతుల పంటను ఈనెల 30వ తేదీన నుండి సీసీఐ వారు కొనుగోలు చేస్తారని మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి కార్యదర్శి ఆకుల రవికుమార్ మరియు సూపర్వైజర్ రాఘవేంద్ర తెలిపారు. ఎం ఎస్ పి రేటు 8వేలు60 రూపాయలు.ఉంటుందని తెలిపారు. రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో ఈ క్రాం, సీఎం యాప్ ద్వారా అగ్రికల్చర్ ఆఫీసర్ ని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకుని తర్వాత కపాస్ కిషన్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. రైతులు యాప్ నందు స్లాట్ బుక్ చేసుకోవడం తెలియని వారు మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర ఆగ్రో ఇండస్ట్రీస్ వద్ద ఉన్నటువంటి సిసిఐ వారిని సంప్రదించినచో వారు స్లాట్ బుకింగ్ చేస్తారని స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత రైతులు తమ పత్తిని కోసిగి మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్నటువంటి శ్రీ రాఘవేంద్ర ఆగ్రో ఇండస్ట్రీస్ మంత్రాలయం నందు తమ పత్తిని సీసీఐ వారికి అమ్ముకొని గవర్నమెంట్ వారు ప్రతిపాదించిన ఏం ఎస్ పి 8వేల 60 రూపాయలు రేటును పొందగలరని తెలిపారు.



## ఆటో బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

**కోసిగి, అక్టోబర్ 28:**
కోసిగి - ఆదోని రోడ్డులో బాపులదొడ్డి సమీపంలో మంగళవారం నాడు ఆటో బైక్ ఢీ కొన్న ప్రమాదంలో కోసిగి నాల్గవ వార్డు కు చెందిన హనుమంతు, చిన్న నాగేంద్రకు గాయాలయ్యాయి. సొంత పనిమీద కోసిగి నుండి పెద్దతుంబలం కు మోటార్ సైకిల్ పై వెళుతుండగా ఆదోని వైపు నుండి కోసిగి కి వస్తున్న ఆటో ఢీ కొన్నట్లు బాధితులు తెలిపారు.వెంటనే కొంతమంది వాహన దారులు గమనించి కోసిగి ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సా చేయించి మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ లో అదోనికి తరలించారు.కాగా కోసిగి నుండి అదోనికి వెల్లు రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో పాటు , రోడ్డుకు ఇరువైపులా కురిసిన వర్షాలకు మట్టి కొట్టుకుపోయి రోడ్డు పొడవునా భారీగా గుంతలు ఏర్పడు తుండడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన దారులు అంటున్నారు.కనుక వెంటనే కోసిగి నుండి పెద్దతుంబలం క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు వేయాలని వాహన దారులు కోరుతున్నారు.



గాయాలైన వారిని అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

### శ్రీ బ్రహ్మేంద్రస్వామి మహా పుణ్యక్షేత్రం పీఠాధిపతిగా

## వెంకటాద్రి స్వామిని నియమించండి

### దేవాదాయ శాఖ కమిషనర్‌కు విశ్వబ్రాహ్మణ సంఘం వినతిపత్రం..

**పెద్దకడబూరు, అక్టోబర్ 28 :**
శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మహా పుణ్యక్షేత్రం పీఠాధిపతులుగా వెంకటాద్రి స్వాములను నియమించాలని మంగళవారం కందిమల్లయ పల్లెలో దేవాదాయ శాఖ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్‌కు విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దకడబూరు మండల అధ్యక్షులు నరసింహ ఆచారి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా కందిమల్లయ పల్లె శ్రీ బ్రహ్మంగారి మఠం నందు నాలుగు సంవత్సరాల నుండి పీఠాధిపతిని నియమించలేదన్నారు. మహా పుణ్యక్షేత్రంలో జరుగు కార్యక్రమాలు అన్ని దేవాదాయ శాఖ ఆధీనంలో జరిగేవని తెలిపారు. రాష్ట్ర ధార్మిక పరిషత్, రాష్ట్ర విశ్వహిందూ పరిషత్,



మాట్లాడుతున్న అలయ అర్చకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ శ్రీ చంద్రశేఖర్ ఆజాద్ సమక్షంలో పీఠాధిపతి నియామకం ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తమ అభిప్రాయాలను వినతి పత్రం ద్వారా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో సమర్పించామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు వీరబ్రహ్మేంద్రస్వామి పీఠాధిపతి కీర్తిశేషులు శ్రీ వెంకటేశ్వర స్వాముల ప్రథమ పుత్రుడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదవ తరం పీఠాధిపతులుగా శ్రీ వెంకటాద్రి స్వాములను నియమించాలని నిర్ణయించి సంఘం సభ్యుల సంతకాలు సేకరించి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మహా పుణ్యక్షేత్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ చంద్రశేఖర్ ఆజాద్ కు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు గువ్వలదొడ్డి శ్రీనివాసాచారి, నాయకులు గోల్డ్ స్మిత్ రవి, లక్ష్మీనారాయణ ఆచారి, లోకేష్ ఆచారి, మంత్రాలయం ప్రహల్లాదాచారి తదితరులు పాల్గొన్నారు.



దేవాదాయ శాఖ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు



ఆత్మహత్యకు పాల్పడిన శకుంతల

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**కోసిగి, అక్టోబర్ 28:**
కోసిగి మండలం పరిధిలోని ఆర్లబండ గ్రామానికి చెందిన కురువ శకుంతల( 40) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. సోమవారం నాడు శకుంతల ఆమె భర్త కిష్టప్ప మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించినట్లు తెలిసింది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్సా నిమిత్తం కోసిగి ఆసుపత్రికి తరలించారు.ప్రథమ చికిత్సా అనంతరం ఆదోని కి తరలించి ఒక ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.అయితే చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించారు.మృతురాలి ఒక కుమారుడు.ఇద్దరు కుమార్తెలు సంతానం.

## సురక్ష యాప్‌లో స్కాన్ చేసి మద్యం బాటిళ్లను విక్రయించాలి

### కోసిగి ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 28 :**
ఏపీ సురక్ష యాప్ లో స్కాన్ చేసి మద్యం బాటిళ్లను విక్రయించాలని కోసిగి ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం పెద్దకడబూరు గ్రామంలోని తుంగభద్ర, లక్కీ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ మద్యాన్ని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం ఏపీ సురక్ష యాప్ ను తీసుకొని వచ్చిందన్నారు. మద్యం దుకాణాల యజమానులు తమ దుకాణాల్లోని మద్యం బాటిళ్లను ఏపీ సురక్ష యాప్ లో స్కాన్ చేసిన తర్వాతే వినియోగదారులకు విక్రయించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం బాటిళ్లను విక్రయించాలని ఆదేశించారు.



లక్ష్మీ వైన్ షాపులో రికార్డులను పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి

## వంకలో పిచ్చిమొక్కల తొలగింపు, రోడ్డుకు మరమ్మతులు

**కోసిగి, అక్టోబర్ 28:**
ఇటీవల ఎడతెరిపి లేని వర్షాలకు కోసిగి హాల్విరోడ్డులో వీర సేవ కాంప్లెక్స్ వద్ద గల చాప వంక చాలాసార్లు నిండుగా పొంగి ప్రవహించింది. వంకకు వరద నీరు వచ్చిన ప్రతిసారి రెండు, మూడు గంటల వరకు వంక ఉధృతి తగ్గకపోయేంత వరకు అష్టకష్టాలు పడాల్సిందే. వంక దగ్గర నీళ్లు పారే స్థలంలో రోడ్డు గుంతలుమయం కావడంతో నీళ్లల్లో వంక దాటేందుకు ప్రయత్నించే వారి కష్టాలు వర్ణాతీతంగా ఉండేవి. దీంతో వంక అటువైపు ఉన్న గ్రామాల ప్రజలు, పొలాలకు వెళ్లే రైతులు, సాయిబాబా కాలనీలో ఉండే ఉపాధ్యాయులు విద్యార్థులు రైతులు రోజువారి కూలీలు, ఉరుకుంద



చాప వంకలో దగ్గరుండి పనులు చేయిస్తున్న అధికారులు

ఈరన్న స్వామి భక్తులు వాహనదారులు ప్రయాణికులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం చాప వంకలో దిగువకు వెళ్లే నీరు సులువుగా ప్రవహించేందుకు అడ్డంగా ఉన్న మట్టి దిబ్బలను, పిచ్చి మొక్కలను, ముళ్ళకంపలను జెసిబితో తొలగించారు. అలాగే కోసిగిలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద పంచాయతీ కార్యాలయం ముందు రోడ్డుపై ఏర్పడిన గుంతలను కంకర వేసి పూడిపించారు. సీఐ మంజునాథ్, ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామి, ఎస్సై హనుమంత రెడ్డి,లు ముందుండి ఈ పనులు చేయించడంతో గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



చాప వంకలో దగ్గరుండి పనులు చేయిస్తున్న అధికారులు

## 30న 'డిఈఎఫ్ తాలుకా నూతన కార్యవర్గం ఎన్నిక

### డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు.

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 28 :**
ఈనెల 30వ తేదీ ఎమ్మిగనూరు తాలుకాకు సంబంధించిన పట్టణ, మండలాల స్థాయి దివ్యాంగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు తెలిపారు. మంగళవారం కర్నూలు జిల్లా "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తామన్నారు. డిఈఎఫ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగ సోదర, సోదరీమణులందరూ తప్పకుండా రావాలని కోరారు. కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రమ్ పటేల్

## ఇంటరాక్షన్ పేర ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..

**ఆదోని, అక్టోబర్ 28:**
వైద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని సమాజానికి ఎంతో సేవ చేయాల్సి ఉందని, ఇంట్రరాక్షన్ పేరుతో జూనియర్ విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. మంగళవారం కర్నూల్ మెడికల్ కాలేజీలోని మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు సీనియర్ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తమ విద్యలో చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని తమ కెరీర్ గురించి ఆలోచించాలన్నారు. ఎంతో ప్రతిభగల విద్యార్థులకే వైద్య విద్యలో ప్రవేశం దొరుకుతుందని అంతటి కష్టాన్ని సాధించిన మీరు చిన్న విషయాలకు కృంగిపోవడం, బాధపడడం, ఎక్కువగా స్పందించడం చేయవద్దన్నారు. మీ లక్ష్యం వైద్య విద్య పూర్తి చేసి ఉన్నత శిఖరాలకు చేరడం అది మరవ వద్దన్నారు. అనంతరం ఇటు తల్లిదండ్రులకు సమాజానికి సేవ చేయాలని అంతవరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా కర్నూలు మెడికల్ కాలేజీకి మంచి పేరు ఉందన్నారు. ఇంటర్ తర్వాత వైద్య విద్యలో ప్రవేశించడం ఇది మంచి వయస్సు అని ఈ వయస్సు లో ఆల్కహాల్, మత్తు పదార్థాల వంటి చెడు అలవాట్లకు, ప్రలోభాలకు గురి కావద్దన్నారు. లక్ష్యాలను మరవవద్దన్నారు. వైద్యులకు సమాజంలో గౌరవ స్థానం ఉందని సమాజానికి మీరు సూచిక గా ఉండాలన్నారు. రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వైద్య విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఏవైనా సమస్యలు ఏర్పడితే మీ కాలేజీ స్థాయి నుంచి ఉన్నతాధికారి వరకు వివిధ స్థాయిల్లో సపోర్ట్ చేయడానికి అధికారులు ఉన్నారని విద్యార్థులు నేరుగా తనకు కూడా కంప్లైంట్ చేయవచ్చన్నారు.
అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కేఎంసి ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థిని కుటుంబ సభ్యులుగా చూసుకోవాలన్నారు. మీ కుటుంబంలో మీ తమ్ముళ్లను చెల్లెలను ఎలా చూసుకుంటారో ఇక్కడ కూడా అలానే చూసుకోవాలన్నారు. అనవసరంగా విద్యార్థి దశలో సమస్యలు కొని తెచ్చుకోవద్దన్నారు. ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు ఎటువంటి సమస్య అయినా మెంటార్స్ కు గాని , హాస్టల్ వార్డెన్ కు గాని నేరుగా తనకు గాని లేదా ఏదో ఒక మార్గం లో సమాచారం అందిస్తే తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఏ.డి.ఎం.ఈ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య విద్యను ఛాలెంజ్ గా తీసుకోవాలని ఆ చాలెంజ్ పూర్తయ్యేంతవరకు చిన్న చిన్న ఆటుపోట్లను లెక్కచేయొద్దని వైద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అది మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుక దేవి, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కాలేజి లోని వివిధ విభాగాల అధిపతులు, జూనియర్, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మెడికల్ విద్యార్థులు

## మహిళకు నివాళులు

**కౌతాళం, అక్టోబర్, 28:**
కౌతాళం మండలం కేంద్రంలోని ఎస్‌సి కాలనీకి చెందిన సంకబేరి బీమమ్మ సోమవారం పాముకాటు గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు బీమమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సింగిల్ విండో డైరెక్టర్, టిడిపి కౌతాళం మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్ , తెలుగుదేశం పార్టీ కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ నీలి రాజానంద్ ,సీనియర్ నాయకులు సులేకేరి గిరి ,టీడీపీ



బీమమ్మ మృతదేహం వద్ద వాళులర్పిస్తున్న టిడిపి నేతలు

# మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై రామకృష్ణ ..

**అట్లూరు, అక్టోబర్ 28:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తుఫాను ప్రభావం కారణంగా అట్లూరు మండల వ్యాప్తంగా భారీ వర్షాలు, గాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అట్లూరు ఎస్సై రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున సగిలేరు నది మరియు సోమశిల వెనుక జలాల పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటల దగ్గరికి ఎవరూ వెళ్లరాదని, ఆదివారం సగిలేరు నదిలో



బోడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ కాళ్లు కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలోకి మునిగిపోయి మరణించడం జరిగిన సంఘటన తన మనసును ఎంతో కలిచివేసిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు సురక్షిత ప్రదేశాల్లోనే ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే అట్లూరు పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్సై రామకృష్ణ ప్రకటనలో తెలియజేశారు.




ప్రజలకు సూచనలు ఇస్తున్న తహసిల్దార్ సంజీవరెడ్డి

# లోతట్టు గ్రామాల పరిశీలన

తహశీల్దార్ సంజీవరెడ్డి ..

**దువ్వూరు, అక్టోబర్ 28 :** మండల పరిధిలోని పెద్ద జొన్నవరం, జిల్లెల్ల, నేలటూరు గ్రామాలను తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరె డ్డి, రెవిన్యూ సిబ్బంది తో కలసి గ్రామాలను సందర్శించారు.మొంథా తుఫాను వర్షప్రభావం వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ వేమిరెడ్డి సంజీవరెడ్డి తెలిపారు. అనంతరం అక్కడ ప్రవహిస్తున్న వాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలైన నేలటూరు, పెద్ద జొన్నవరం, జిల్లెల్ల, కానగూడూరు గ్రామాలల్లో నివసిస్తున్న ప్రజలకు ముందస్తు చర్యల్లో భాగంగా వర్షం కురుస్తున్న సమయంలో ఎవరు బయటకు రావద్దని నీటి ప్రవాహ సమయంలో ఎవరు నీటిలోకి దిగ వద్దని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమం డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, మండల సర్వేయార్ మదన్ కుమార్ రెడ్డి , వీఆర్వో సౌజన్య,తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నుండి బయటకు పంపిస్తున్న పోలీసులు

# ప్రమాద స్థితిలో ఉన్న ఇంటిని ఖాళీ చేయించిన పోలీసులు

**దువ్వూరు, అక్టోబర్ 28:** మొంథా తుఫాను వలన దువ్వూరు మండలం నారాయణ పల్లె గ్రామంలో కూలిపోయేందు సిద్దంగా ఉన్న ఇంటిని ఖాళీ చేపించి సురక్షిత ప్రాంతానికి చేర్చిన దువ్వూరు పోలీసులు. నారాయణ పల్లె గ్రామంలో కుళాయి రెడ్డి అనే వ్యక్తి ఇల్లు కూలిపోయే స్థితిలో ఉండగా, గ్రామస్తులు ఎంత చెప్పినా కులాయిరెడ్డి వినలేదని, గ్రామస్తులు పోలీసులకు తెలియజేయడంతో వెంటనే ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య పోలీసులతో వెళ్లి కులాయిరెడ్డికి నచ్చ చెప్పి ఇండ్లు ఖాళీ చేయించి ఇంట్లో సామాగ్రిని స్థానిక రామాలయంలో చేర్చడం జరిగినది. మండలంలో ఎవరైనా మట్టిమిద్దె లలో కూలిపోయే స్థితిలో ఉంటే ఉండకూడదని పోలీసులు వారు తెలియజేశారు. నారాయణ పల్లి గ్రామస్తులు పోలీస్ వారిని అభినందించారు.

## వృద్ధునికి వీల్ చైర్ వితరణ

**రామకుప్పం, అక్టోబర్ 28:** మండలంలోని పంద్యాల మడుగు పంచాయతీ కావలి మడుగు గ్రామానికి చెందిన వృద్ధుడు వెంకటేశప్పకు వీల్ చైర్ ను రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ వితరణ చేశారు. మంగళవారం కావలిమడుగు గ్రామానికి చెందిన ఆనంద్ కుమార్ గౌడు వీల్ చైర్ మానవత దృక్పథంతో తన సొంత నిధులతో అందించారు. దీంతో గ్రామస్తులు అతన్ని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాబు, మంజునాథ్, శీనప్ప, సోమప్ప తదితరులు పాల్గొన్నారు.



# కొండూరు చెరువులకు జలకళ

## టిడిపి మండల మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి ..

**అట్లూరు, అక్టోబర్ 28:** బద్వేల్ నియోజవర్గం అట్లూరుమండలం కొండూరుగ్రామపరిధిలో గతకొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులన్నీ వర్షపు నీటితో జలకల సంతరించుకుంది. కొండూరుగ్రామంలోని యర్రచెరువు,నల్లకుంట చెరువులను తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి.తమ అనుచరులతో మంగళవారం పర్యవేక్షించారు. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలం



వరద ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి మండల మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి



వరద ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి మండల మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి

లోని చెరువులలో అత్యధిక శాతం చెరువులన్నీ వర్షపు నీటితో నిండుకున్నాయని కొన్ని చెరువులలో నీరు, అలుగులు పారుతున్నాయనీ ఇంకా కొన్ని చెరువులు పరే అవకాశం ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం చెరువులన్నీ ప్రతిష్టంగానే ఉన్నాయని ఎటువంటి సమస్యలు లేవని ఎప్పటికప్పుడుసచివాలయం సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు చెరువులను పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. మండలంలోని అన్ని చెరువులు పూర్తిగా నిండుకున్నాయని ఇలాగే వర్షం కురిస్తే చెరువులన్నీ కూడా దెబ్బతినేఅవకాశం ఉన్నదని, ఈ వర్షపు నీటి వలన రైతాంగం హర్షం వ్యక్తపరుస్తున్నారని అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ పర్యవేక్షణలో సీనియర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి,వేముల.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

**పాతపట్నం, అక్టోబర్ 28:** పాతపట్నం మండలంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన అత్తిసూరి కవిటి,చాకి పల్లి,రౌతు లక్ష్మీపురం, రొమదళ, రొంపివలస తదితర గ్రామాలను అలాగే నష్టపోయిన పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు నష్టపోయిన పంట



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పొలాలకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని సంబంధిత రైతులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు అలాగే తుఫాను తీరం దాటిన తరువాత మరింత గాలులతో కూడిన వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అదేవిధంగా అధికారులు అందుబాటులో ఉంటూ పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు పరిశీలించిన వారిలో తహసిల్దార్,ఎంపీడీవో,వ్యవసాయాధికారి తదితరులు పాల్గొన్నారు.

# మహేంద్రతనయ ఉధృత ప్రవాహం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి...

**పాతపట్నం, అక్టోబర్ 28:** మోంథా తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా, పాతపట్నం మండలంలోని మహేంద్రతనయ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నదిపై ఉన్న కాజ్వే పై నీరు పొంగి పొరలడంతో రాకపోకలు నిలిచిపోయిన పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి స్థలాన్ని సందర్శించారు. నదీ తీర గ్రామాలైన సీతంపేట, చింతలగడ, భైరవపుట్లలోని ప్రజలతో మాట్లాడుతూ ఆమె ం "ప్రకృతి ముందర మనుషులు చిన్నవారమే అయినా, జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు. ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. కానీ ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం," అని సూచించారు.ఈ సందర్భంగా ఆమె స్థానిక అధికారులతో మాట్లాడి నది తీరప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం, రక్షణ చర్యలు సిద్ధంగా ఉంచడం, విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టడం వంటి



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అంశాలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.నదీ ప్రవాహం ఇంకా పెరుగుతుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో,వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని "ప్రతి ఇల్లు సురక్షితంగా ఉండాలి, ప్రతి ప్రాణం కాపాడబడాలి ం ఇదే మన జగనన్న లక్ష్యం" అని శాంతి పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యం

## ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బి.నారాయణమూర్తి ..

**పాతపట్నం, అక్టోబర్ 28:** భారతదేశ సరిహద్దులలో యుద్ధ వాతావరణాన్ని తలపించే విధంగా ప్రభుత్వ వాహనాల శబ్దాలతో అతిరథ మహారథులైన కూటమి ప్రభుత్వ నాయకులతో పాటు అధికారుల పర్యవేక్షణలో అశేష ప్రజల సమక్షంలో మండలములోని అనేక గ్రామాలకు ఆగమేఘాల మీద శంకుస్థాపనలు శిలాఫలకాలు వేసిన రహదారుల నిర్మాణాలు ఎప్పుడు పూర్తి చేస్తారె చెప్పాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సమాజ సేవకుడు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి అన్నారు. ి ప్రచార ఆర్భాట కార్యక్రమాల వలన ప్రజాధనం దుర్వినియోగమే తప్పించి ప్రజలకు ఒరిగిందేమీ లేదని, పాతపట్నం మండలంలోని అనేక గ్రామీణ ప్రాంతాలకు ఉన్న రహదారులు ఇదివరకే ప్రకృతి వైపరీత్యాల వలన కురిసిన అనేక భారీ వర్షాల వలన పాడైపోవడం వల్ల ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు,భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రతి పల్లెకు రహదారుల సౌకర్యాన్ని కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పదే పదే ప్రస్తావిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తుతం రాష్ట్రంలో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందని అంటూ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న అన్ని రహదారులను కూడా యుద్ధ ప్రాతిపదికన నాణ్యతతో కూడిన మరమ్మత్తులు, నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది అన్న వారి హామీని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారన్నారు. అదేవిధంగా శాసనసభ్యుడు మామిడి గోవిందరావు కూడా ఎన్నికల సందర్భంగా ఎన్నో వేదికల మీదుఈ సామాన్యుడికి ఒక్క అవకాశం ఇస్తే ఈ నియోజకవర్గంలోని అస్తవ్యస్తంగా ఉన్న రహదారులు అన్నింటిని నాణ్యతతో కూడిన మరమ్మతులతో పాటు ప్రధానమైన రహదారులన్నియు కూడా



విస్తరించడం జరుగుతుందని ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను అని ఇచ్చిన ఆ హామీని నియోజకవర్గ ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఈయన చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని అన్నారు . ఇదే విషయమై అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి యుద్ధ వాతావరణాన్ని తలపించే విధముగా ఆగమేఘాల మీద ఆనాడు ప్రారంభోత్సవాలు చేసిన ఈ రహదారులు ఇంతవరకు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ఈ రహదారులతోపాటు ప్రధాన రహదారులపై కూడా అధికారుల పర్యవేక్షణ లేనందున రహదారులకు ఇరువైపుల అవసరము లేని మొక్కలు పెరగటం అలాగే రోడ్లకు ఇరువైపులా ఇసుక మేటలు వేసి ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి, బాధ్యతారాహిత్యానికి ఉదాహరణగా భావించవలసి ఉంటుందన్నారు. సామాజిక బాధ్యతతో ప్రజల ప్రక్షాన స్పందిస్తున్న నా స్పందనను అదేవిధంగా నే ఆలోచన చేసి వీలైనంత తొందరగా ఆ రహదారుల నిర్మాణాలను పూర్తి చేయాలని లేదా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొనవలసి ఉంటుంది అని బి.నారాయణమూర్తి అన్నారు.

# అఖిలభారత రెడ్డి సంఘం నూతన మహిళా సభ్యులు

రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా జంగా శ్వేతా రెడ్డి..
గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కాసు కృష్ణ చైతన్య రెడ్డి ..
కడప జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కందుల వాసంతి రెడ్డి..







**దువ్వూరు, అక్టోబర్ 28:** అఖిల భారత రెడ్డి సంఘం మహిళా విభాగంలో ముగ్గురుని వివిధ పదవులలో నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా జంగా శ్వేతారెడ్డి, వైయస్ఆర్ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కందుల వాసంతిరెడ్డి, గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు గా కాసు కృష్ణ చైతన్య రెడ్డి లను నియమించినట్లు అఖిల భారతరెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నావమన్నారు. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం అని, సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని తెలిపారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..


**బద్వేల్, అక్టోబర్ 28:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకాన్ని అర్హత గల ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆవాస్ ప్లస్ సర్వే ద్వారా ఇంటి స్థలము మరియు పట్టా ఉన్నవారికి అనగా (పొజిషన్ సర్టిఫికెట్, రిజిస్టర్ పట్టా లేదా గవర్నమెంట్ పట్టా) ఉన్నవారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం క్రింద కడప జిల్లాలోని నియోజకవర్గాలలోని అన్ని మండలాలలో అన్ని పంచాయతీలకు సంబంధించి ఎవరైతే ఇంటి మంజూరుకు అర్హులైన వారు ఉంటారో వారందరూ సంబంధిత గ్రామ సచివాలయంలో నవంబర్ 5వ తేదీ లోపు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మీ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా మీరు మీ వివరాలను ఆవాస్ యాప్ లో పొందుపరచాల్సి ఉంటుందన్నారు. అందుకు గాను పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ సహాయ సహకారాలు అందిస్తారని నియోజకవర్గాలలోని ఎన్ డిఎ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మీ మండలాలలో, పంచాయతీల్లో, గ్రామాలలో ఈ యొక్క సమాచారాన్ని అర్హులైన లబ్ధిదారులందరికి తెలియజేసి నవంబర్ 5వ తేదీ లోపల నమోదు చేసుకునే విధంగా చేయాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.



# వంశధార నదిలో పెరిగిన వరద నీటి మట్టం

గొట్టా బ్యారేజి 22 గేట్లు ఎత్తి వేత ..

**హిరమండలం, అక్టోబర్ 28:** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మంగళవారం వంశధార నదీ లో వరద నీటి మట్టం స్వల్పం గా పెరిగింది.ఒరిస్సా క్యాచ్ మెంట్ ఏరియాలో కురిస్తున్న వర్షాలకు హిరమండలం సమీపంలోని గొట్టా బ్యారేజి లోకి వరద నీరు చేరుతుండడం బ్యారేజి 22 గేట్లు 20 సెంటీమీటర్లు ఎత్తి నదీ దిగువ భాగానికి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజి కి అనుసంధానం గా ఉన్న కుడి,ఎడమ ప్రధాన కాలువలకు సాగు నీటి సరఫరా నిలుపుదల చేయడం జరిగిందని డిఇ సరస్వతి తెలిపారు.క్యాచ్ మెంట్ ఏరియాలో 140.20 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, నదీ లో 12,688 క్యూసెక్కుల వరదనీరు ప్రవహిస్తోందని ఆమె తెలిపారు.



గొట్టా బ్యారేజి వద్ద నీటి ప్రవాహం

# నీట మునిగిన కాజ్వే

రాకపోకలు నిలిపివేసిన అధికారులు...

**పాతపట్నం, అక్టోబర్ 28:** మోంథా తుఫాను ప్రభావంతో పాతపట్నం మండలంలో విస్తృతంగా వర్షాలు కురుస్తుండటంతో మహేంద్రతనయ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ కారణంగా పాతపట్నం నుండి కాపు గోపాలపురం, హరిజన గోపాలపురం గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న కాజ్వే పూర్తిగా నీటమునిగిపోయింది. దాంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి..నదీ ప్రవాహం గంట గంటకు పెరుగుతుండటంతో మండల అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ మార్గంలో ఎటువంటి రాకపోకలు చేయరాదని పోలీసు శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కాజ్వే సమీపానికి వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పాతపట్నం సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదనరావు పిలుపునిచ్చారు."కాజ్వేపై నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అక్కడికి వెళ్లకూడదు. పరిస్థితులు సద్దుమణిగే వరకు రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలి," అని ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. ఇక మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు, తాసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో హెచ్.వి. రమణమూర్తి తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తీరప్రాంత గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయి.




పాతపట్నంలో నీటమునిగిన కాజ్వే

# మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి

ఎమ్మెల్యే ఎంజీఆర్ ..

**పాతపట్నం, అక్టోబర్ 28:** మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. తుఫానుపై ముందస్తుగా తన కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎటువంటి సంఘటన జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అలాగే పునరావస కేంద్రాల్లో సకాలంలో భోజనాలు,మందులు,నిత్యావసర సరుకులు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు అలాగే ఎప్పటికప్పుడు డివిజనల్,జిల్లా స్థాయి అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ సహాయక చర్యలు సకాలంలో అందేటట్లు చూడాలన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



జగనన్న కాలనీ సందర్శించిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ ఛైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి కమిషనర్ బాలకృష్ణ, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు

## మంగలి కట్ట జగనన్న కాలనీ సందర్శన

### మున్సిపల్ ఛైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి ..

**నెల్లూరు,అక్టోబర్ 28:**
మొంథా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ ఛైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యులువేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 18వ వార్డు మంగళ కట్ట ఏరియా జగనన్న కాలనీలో లోకి వర్షపు నీరు చేరడంతో కమిషనర్ బాలకృష్ణ మరియు తహశీల్దార్ వెంకటేశ్వర్లు తో కలిసి ఆ ఏరియా ను సందర్శించడం జరిగింది.వర్షపు నీరు నిలబడటంతో కచ్చా డ్రై న్స్ ఏర్పాటు చేసి,ఆ వర్షపు నీరు నిలబడకుండా వెంటనే జెసిబి ని పిలిపించి ఆ నీటిని తొలగిస్తున్నామని తెలియజేశారు... ఈ తుఫాన్ నేపథ్యంలో పిల్లలు, వృద్దులు,ఇంట్లోనే ఉండాలని అవసరమైతే తప్ప బయటకి రావద్దని తెలియజేశారు. ప్రజలు విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు, ట్రాన్స్ఫార్మర్లు తాకవద్దని తెలియజేశారు.. వర్షం సమయంలో చెట్ల కింద నిలబడుద్దని తెలియజేశారు.తుఫాన్ నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది, వాటర్ సిబ్బంది,కరెంటు సిబ్బంది, అందరు కూడా అందుబాటులో ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ నెల్లూరు మున్సిపల్ కమిషనర్

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
### వర్ష ప్రభావిత ప్రాంతాల పరిశీలన
### జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, మున్సిపల్ కమిషనర్ నందన్ ..

**నెల్లూరు, అక్టోబర్ 28 :**
జిల్లాలో భారీ వర్షాలు నమోదవుతున్నందున ప్రజలు అప్రమత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. మంగళవారం నెల్లూరు లోని పలు వర్ష ప్రభావిత ప్రాంతాలను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, మున్సిపల్ కమిషనర్ నందన్ లతో కలసి పరిశీలించారు. తొలుత నెల్లూరు రూరల్ బుజ బుజ నెల్లూరులోని నేషనల్ హైవే పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కొండ్లపూడి లోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.అందులో ఆశ్రయం పొందుతున్న వారిని పలకరించి అందుతున్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు.చిన్నారులతో కలసిపోయి వారి చదువుల గురించి తెలుసుకుంటూ, వారి తరగతి పుస్తకాలను అందించి చదివించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షపు నీరు ఎక్కడా నిలవకుండా కాలువలు ద్వారా సజావుగా వెళ్లేందుకు మున్సిపల్ అధికారులు నిరంతరం చర్యలు తీసుకున్నారన్నారు.గతంలో మాదిరి కాకుండా రోడ్ల పై నీరు నిల్వ లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడంతో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. పునరావస కేంద్రాల్లో మంచి రుచికరమైన వేడి వేడి భోజనాన్ని అందించాలని, నిరంతర మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. చిన్నారులకు పాలు అందివ్వాలని సూచించారు.పునరావాసవ కేంద్రాల్లో పారిశుద్ధ్య విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పునరావాస కేంద్రంలో అందించే భోజనాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వారికి వడ్డించడంతో పాటు వారిరువురు అక్కడే



పిల్లలతో గడిపిన అధికారులు

## వరద ప్రాంతాల్లో అధికారుల సేవలు భేష్

### పరిశీలించిన టిడిపి నాయకులు..

**ఉదయగిరి( వరికుంటపాడు) అక్టోబర్ 28 :**
స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్, ఎస్సై రఘునాథ్, వీఆర్వో లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ సేవలు భేష్ అని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, మాజీ సర్పంచ్ ఆంద్రా బాల గురువారెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంద్రా అమరేశ్వర్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావం రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గుడిసెలో ఉన్నటువంటి ప్రజలను మంగళవారం నాడు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు సూచనల మేరకు పునరావాస కేంద్రాన్ని టిడిపి నాయకులు పరిశీలించి తగు సూచన లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర తుఫాన్ కారణంగా గ్రామాలలో గుడిసెల్లో ఉన్నటువంటి గిరిజనులను సురక్షితమైన ప్రాంతాలకు తీసుకొని వచ్చి వారికి అన్ని ఏర్పాట్లు చేసినటువంటి మండల అధికారుల సేవలు అభినందనీయమన్నారు. ఏ సమయంలోనైనా ఎటువంటి అవసరం వచ్చినా తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ ఆవుల రమణయ్య, చంచల బొజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.



పునరావాస కేంద్రాలను సందర్శించిన టిడిపి నేతలు

## విద్యుత్‌కు అంతరాయం లేకుండా చర్యలు

### ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్..

**నెల్లూరు, అక్టోబర్ 28:**
మొంథా తుఫాన్ సందర్భంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాను పరిశీలించుటలో భాగంగా తిరుపతి పర్యటన అనంతరం మంగళవారం నెల్లూరులోనిఏపీఎస్పీడీసీఎల్ ,చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి. శివశంకర్ నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూము సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం తొమ్మిది జిల్లాలు ఉన్నాయని తీర ప్రాంతా జిల్లాలైనతిరుపతి ,నెల్లూరు జిల్లాలో మంగళవారం పర్యటించడంజరిగిందన్నారు. నెల్లూరులో ఇప్పటివరకు నాలుగు సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది అని తెలిపారు. తుఫాన్ వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా ప్రతి జిల్లాలలో చీఫ్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్



అధికారులతో మాట్లాడుతున్న ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్

ఇంజనీర్లు క్యాడర్లో ఉన్న వ్యక్తులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగింది అన్నారు.అన్ని సబ్ స్టేషన్లలో ఆసరమైన సిబ్బందిని అందుబాటులోఉంచామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు నమోదు కాలేదని, ఈరోజు( మంగళవారం) మధ్యాహ్నం నుంచి రేపటి వరకు చాలా క్రూషియల్ పీరియడ్ అయినందున విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఎక్కడైనను విద్యుత్ అంతరాయం జరిగినట్లయితే వెంటనే పునరుద్ధరించే విధంగా అవసరమైన సిబ్బందిని పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు.విద్యుత్ శాఖ జిల్లా పరిపాలన అధికారులతో సమన్వయ పరచుకొని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విషయమై నెల్లూరు జిల్లా ప్రత్యేక అధికారి యువరాజ్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో ప్రత్యేకంగాచర్చించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు సలహాలు అందజేశారు.

## దుప్పట్లు,ఆహార పదార్థాలు పంపిణీ

### టొబాకో ఎస్టీ కాలనీ వాసులకు అండ.. ఎమ్మెల్యే కాకర్ల ..

**ఉదయగిరి(కలిగిరి), అక్టోబర్ 28:**
గత కొన్ని రోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో కురిసిన వర్షాలు,నిన్న రాత్రి నుండి మొంథా తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలు ప్రజల జీవితాలను దెబ్బతీశాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండటంతో పాటు వాతావరణంలో చలి తీవ్రంగా పెరగడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రజల పట్ల తమ హృదయపూర్వకమైన మానవతా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. ప్రజల బాధను అర్థం చేసుకొని, స్వయంగా రంగంలోకి దిగిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మండల కేంద్రంలోని టుబాకో బోర్డు ఎస్టీ కాలనీలోని



టొబాకో ఎస్టీ కాలనీ వాసులకు దుప్పట్లు అందిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల

సుమారు 100 కుటుంబాలకు దుప్పట్లు,ఆహార పదార్థాలు, తినుబండారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడటం నా బాధ్యత. ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా కూడా అవసరమైన సహాయం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను అని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలందరూ తుఫాను నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సహాయం కొరకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి,సర్పంచ్ వెంగప్ప నాయుడు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సేవా తపనను, మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



టొబాకో ఎస్టీ కాలనీ వాసులతో మాట్లాడుతున్నఎమ్మెల్యే కాకర్ల

## తుఫాన్ నేపథ్యంలో టిడిపి నాయకులు అప్రమత్తంగా ఉండాలి

**నెల్లూరు, అక్టోబర్ 28:**
మొంథాతుఫాన్ సమయంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా బాధ్యతగా ఉండాలని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం వలన ప్రజలకి ఎటువంటి ఆటంకం కలగకూడదు అని అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులను అప్రమత్తం చేశారు. కోవూరు నియోజకవర్గ శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలు మేరకు విడవలూరు మండలం పరిధిలో తీర ప్రాంతంలో అన్ని గ్రామాలను నాయకులు సందర్శించి అక్కడ పరిస్థితులనుఎమ్మెల్యేకి తెలియచేశారు. పార్లపల్లి,రామతీర్థం గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గిరిజనులను ఎమ్మెల్యే ఆలోచన మేరకు పునరావాస కేంద్రాలకు చేర్చడం జరిగింది. వారికి కావలసిన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య,తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల వాసు,ఆవుల రవీంద్ర, తాతా బాలకృష్ణ,పొన్నాడి



పునరావాస కేంద్రాల్లో చేరిన గిరిజనులు

చంద్ర శేఖర్ ,చిన్ని బాబు,రామిశెట్టి వెంకటేశ్వర్లు, జేజి,తిరుపతి, హరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పునరవాస కేంద్రాల ఏర్పాటు

**నెల్లూరు, అక్టోబర్ 28:**
మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు కోవూరు నియోజకవర్గంలోని పల లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకుంటూ సహాయక చర్యలపై అధికారులు మరియు నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్నారు .ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో ఇందుకూరుపేట మండలంలోని ముదిర్తిపాలెం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను స్థానిక హై స్కూల్ కు తరలించి భోజన వసతులు కల్పించారు. టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి,దాసరి విజయ్ కుమార్ స్థానిక అధికారులతో కలిసి భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా



గంగపట్నం కేంద్రంలో ఉన్నవారికి ఆహారం అందజేస్తున్న దృశ్యం



పునరావాస కేంద్రాల్లో చేరిన వారితో మాట్లాడుతున్న టిడిపి నాయకులు కమలాకర్ రెడ్డి

ఇందుకూరు పేట మండలం గమ్మల్లపాలెం మరియు ఇందుకూరుపేట గ్రామ హరిజనవాడ,అరుంధతి వాడలలోని వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టారు. కోవూరు మండలం వేగూరు సర్పంచ్ అమరావతి ఆధ్వర్యంలో వేగూరులోని ముంపు ప్రాంత వాసులకు సమీపంలోని పాఠశాలలో పునరవాసం కల్పించారు. ఇనమడుగు, పాటూరు,నార్త్ రాజుపాలెం వినాయక కాలనీ తదితర ప్రాంతాలలో స్థానిక టిడిపి నాయకులు అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైతే స్థానిక నాయకుల సహకారం తీసుకుని ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులకు సూచించారు.



కార్మికులకు రైన్ కోట్లు అందజేసిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిపల్ కమిషనర్

## మున్సిపల్ కార్మికులు, సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ

**నెల్లూరు, అక్టోబర్ 28:**
బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఎండైనా, వానైనా, తుఫాన్ అయినా లెక్కచేయకుండా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం అని పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ సిబ్బంది, కరెంటు సిబ్బందికి బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి, మున్సిపల్ కమిషనర్ డి.బాలకృష్ణ రైన్ కోట్లు అందజేశారు.



చేనేత కార్మికుడి పరిస్థితిని తెలుసుకున్న చేనేత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి

## చేనేత కార్మికునికి తక్షణసాయంగా రూ.15వేలు అందజేయాలి

### చేనేత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి..

**నెల్లూరు, అక్టోబర్ 28:**
నెల్లూరు జిల్లాలో గత 3 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు రాత్రి నుంచి తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలకు మగ్గం గుంటలోకి నీరు ఎక్కువగా వచ్చే చేరినది దీని కారణంగా చేనేత కార్మికులు జీవనోపాధిని కోల్పోయినారు. ఇంకొక 15 రోజులు కూడా మగ్గం లోనికి దిగేదానికి వీల్లేకుండా మగ్గం మీద ఉన్నపడుగుమెత్తగా అయిపోయి చీర తయారు చేసే దానికి వీలులేకుండా పోతుంది చేనేత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చమని చేనేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారుఎన్నికల హామీలు భాగంగా 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అందజేస్తామని ప్రకటించారు అదేవిధంగా చేనేత వస్త్ర ఉత్పత్తులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన జీఎస్టీ ని వెంటనే రద్దు చేస్తామని లేక రెయంబర్స్మెంట్ చేస్తామని ప్రకటించి ఒకటిన్నర సంవత్సరం కాబోతున్న దీన్ని అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని చేనేత కార్మికులు డిమాండ్ చేస్తున్నారుచేనేత దినోత్సవం రోజు ప్రతి చేనేత కార్మికునికిఉచితంగా25వేలరూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు ఇవేవీ కూడా అమలు కాలేదని చేనేత కార్మికులు వాపోతున్నారు.

## పోలీస్ స్టేషన్లో సంతకాలు

### మాజీ మంత్రి నల్లపరెడ్డి.
### మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు..

**నెల్లూరు, అక్టోబర్ 28:**
సెప్టెంబర్ 20న డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావు తోపాటు, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, మరో18 మంది వైసీపీ నాయకులపై నమోదైన కేసులో నెల్లూరు జిల్లా కోర్టులో బెయిల్ మంజూరైన నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు మంగళవారం కొడవలూరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోలీసుల సమక్షంలో సంతకాలు పెట్టారు.



కొడవలూరు పోలీస్ స్టేషన్లో సంతకాలు పెట్టిన ప్రసన్న, వీరి చలపతిరావు

## మేకపాటి రాజమోహన్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి ప్రసన్న

**నెల్లూరు, అక్టోబర్ 28:**
మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డిని నెల్లూరు డైకస్ రోడ్ లోని వారి నివాసంలో మాజీ మంత్రి,వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిమర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు ప్రస్తుతం జిల్లా,రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయాల గురించి రాజమోహన్ రెడ్డితో చర్చించుకున్నారు. ఈ భేటీలో పాల్గొన్నఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, ఏపీ ఎల్ డి ఏ ఛైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ , వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి ,వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ వైయస్సార్ టి యు సి అధ్యక్షులు బిరదవోలు రూప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



మేకపాటి రాజమోహన్ రెడ్డితో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసన్న


శిక్షణకు హాజరైన సిబ్బంది

## గ్రామపంచాయతీల అభివృద్ధిపై శిక్షణ తరగతులు

**సోమందేపల్లి, అక్టోబర్ 28:**
గ్రామపంచాయతీల అభివృద్ధిపై సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ సర్పంచులు, అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఓన్ సోర్సెస్ రెవిన్యూపై గ్రామ సర్పంచులకు, కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ప్రతి పంచాయతీలో ఆదాయం వనరులు ఎలా సృష్టించాలి అనే దానిపై వీరికి అవగాహన కల్పించారు. ప్రభుత్వల నుండి నిధులు, ఆదాయాలు, గ్రామ పంచాయితీల అభివృద్ధి , ప్రతి పంచాయతీలో స్వంత నిధులు ఏర్పాట, గ్రామ పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. రెండు రోజులు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు.


వ్యవసాయ కార్యాలయానికి యూరియా తరలిస్తున్న దృశ్యం

## సజావుగా యూరియా పంపిణీ

*మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్..*

**అమరాపురం, అక్టోబర్ 28:**
అమరాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నకు 12.6 టన్నుల యూరియా రావడం జరిగిందని ఇందులో భాగంగా 280బ్యాగులు రైతులకు సజావుగా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, డైరెక్టర్ దాదా పీర్, ధనుంజయ తెలిపారు. అమరాపురం మండలంలోని అన్ని పంచాయతీలకు అవసరం మేర యూరియా నిరంతరంగా పంపిణీ చేస్తామని ఎవరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే రైతులకు కావలసిన డి ఏ పి, కాంప్లెక్స్, వాటర్ సాలిబుల్ ఎరువులు పశువుల దాణ టార్పలిన్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ

## నేడు శ్రీ సిద్దేశ్వర స్వామికి కార్తీకమాస ప్రత్యేక పూజలు

*మండల కన్వీనర్ కృష్ణమూర్తి..*

**అమరాపురం, అక్టోబర్ 28:**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఉదయం 9 గంటలకు శ్రీ సిద్దేశ్వర స్వామికి కార్తీకమాసం ప్రత్యేక పూజలు హేమావతి పంచాయితీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ,బిజెపి, జనసేన పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరు కావాలని వారు కోరారు.



## జూనియర్ కాలేజిలో పునరావాస కేంద్రం

**పాతపట్నం, అక్టోబర్ 28:**
మొంథా తుఫాను సందర్భంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్ ఎంపీడీవో చెప్పారు. పాతపట్నంలో జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ హై స్కూల్ ను పునరావాస కేంద్రాలుగా చేస్తున్నట్లు చెప్పారు .ఈ కేంద్రాల్లో వసతులు పరిశీలించడానికి వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలను,హై స్కూల్ ను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారికి ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే వారిని పునరావాస కేంద్రాలకు తరలించనున్నట్లు చెప్పారు. పునరావాస కేంద్రాల్లో వారికి కావలసిన వసతులు, భోజన సదుపాయం అన్ని సమకూర్చినట్లు చెప్పారు. ఈ పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు ,తాసిల్దార్ ప్రసాదరావు ,ఎంపీడీవో హెచ్ వి రమణమూర్తి ,మండల విద్యాశాఖ అధికారి గోవిందరావు మరియు జూనియర్ కళాశాల సిబ్బంది హై స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.


పునరావాస కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

# నేడే అవిశ్వాస తీర్మానం

### ధర్మస్థలం నుంచి నేరుగా ఎంపీడీఓ కార్యాలయానికి ఎంపీటీసీలు ..

**రోళ్ల, అక్టోబర్ 28 :**
ఎంపీపీ, వైస్ ఎంపీపీని గద్దెదింపడానికి ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో అధికారులు ప్రవేశపెట్టనున్నారు.ఇందుకు సంబందించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 11 మంది ఎంపీటీసీ లుండగా 8 మంది ఎంపీటీసీ లు ఎంపీపీ కవిత విజయరాంగేగౌడ్ తోపాటు వైస్ ఎంపీపీ లు నాగరాజు,రత్నమ్మ లపై అవిశ్వాసం కోరుతూ ఈనెల 8 న జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, జిల్లా పరిషత్ సి ఇ ఓ లకు వినతి పత్రం అందించిన విషయం తెలిసిందే, ఈనెల 14 న మండలంలోని 11 మంది ఎంపీటీసీలకు అవిశ్వాస సమావేశానికి హాజరుకావాలని నోటీసులు అందించారు. ఈక్రమంలో బుధవారం పెనుకొండ ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ సమక్షంలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు.11 మంది ఎంపీటీసీ ల్లో అవిశ్వాసంలో 8 మంది ఎంపీటీసీ లు చేతులెత్తి మద్దత్తు తెలిపితే అవిశ్వాసం నెగ్గి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పదవుల నుంచి వైదొలుగుతారు.సంఖ్యా తగ్గితే అవిశ్వాసం నెగ్గాక ప్రస్తుత ఎంపీపీ వైస్ ఎంపీపీ లు పదవుల్లో కొనసాగే అవకాశం ఉంది. సోమవారం సాయంత్రం ధర్మస్థలం వెళ్లిన ఎంపీటీసీ లు బుధవారం ఉదయం నేరుగా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని అవిశ్వాస తీర్మానపు సమావేశం లో పాల్గొంటారని సమాచారం.



మండల పరిషత్ కార్యాలయం

## ఎస్ఐ వీరాంజనేయులు రొద్దంకు బదిలీ

### రోళ్ల ఎస్ఐగా వీరేష్ ..


బదిలీపై వెళ్తున్న ఎస్ఐ కె.వీరాంజనేయులు


రోళ్ల ఎస్ఐగా రానున్న వీరేష్

**రోళ్ల, అక్టోబర్ 28 :**
రోళ్ల మండల ఎస్ఐగా పనిచేస్తున్న కె. వీరాంజనేయులను రొద్దం మండలానికి బదిలీ చేశారు. అగళి మండలంలో పనిచేస్తున్న వీరేష్‌ను రోళ్ల మండల ఎస్ఐగా బదిలీ చేస్తూ ఉన్నతధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రోళ్ల ఎస్ఐ కె.వీరాంజనేయులును ఇదివరకే రొద్దం ఇంచార్జ్ ఎస్ఐగా నియమించిన విషయం తెలిసిందే. రొద్దం మండలానికి రెగ్యులర్ ఎస్ఐగా కొనసాగించడానికి చర్యలు చేపట్టారు. నేడో రేపో వారు ఆయా స్టేషన్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

# యధార్థవాది వి.యన్.రెడ్డితో సడ్లపల్లె జ్ఞాపకాలు..

*దాదాపు 25 యేళ్లకు ముందు హిందూపురంలో సాగునీటి విషయమై సదస్సు జరిగింది. అప్పుడు "హంద్రీ-నీవా" అంటున్నారు కానీ ఇప్పటికే ప్రాజెక్టుల నుండి ఏ ప్రాంతానికి ఎంత నీరు కేటాయించాలి అనే సంగతి నిర్ణయింపబడి ఉంటుంది కాబట్టి మనకు నీరు అందే అవకాశం లేదు అని, ఎక్కడి నుండో నీరు ఇక్కడికి తరలించడం డబ్బుతో కూడిన వ్యవహారం, అంత ఖర్చు ప్రభుత్వం భరించలేదు. అని రకరకాల అభిప్రాయాలు అక్కడికి వచ్చిన ఇంజినీర్లు, రాజకీయ నాయకులు వివరించారు.*

*అప్పుడు వి.యన్.రెడ్డి లేచి "ఎందుకు మీరంతా ప్రభుత్వం గురించి, ప్రాజెక్టుల గురించి మాట్లాడుతారు. మా కర్నాటకా పడమర కనుమల్లో విపరీతమైన వానలు పడుతూ ఎవరికీ ఉపయోగపడకుండా వేలాంతరం టి.యం.సీ.ల నీళ్లు అరేబియా సముద్రంలో కలిసిపోతున్నాయి. ఇప్పుడు అందుబాటులో ఉన్న జె.సీ.బి, హిటాచీలతో కొండలను తొలిచి రైతులంతా కలిసి రాయలసీమకు, మా బయలుసీమకు కూడా నీరు తీసుకొని రావచ్చు. దానికోసం నా వంతుగా 1,00,000 రూపాయలు ఇస్తాను. ఇంకా నావంటి 100 మంది రైతులను గుంపుకడతాను" అన్నారు. ఆరోజే వారిని వినడం. స్వాతంత్ర్య సాధనకోసం యువకుడుగా ఉన్నప్పుడు ఆంగ్లేయులపై తిరుగుబాటు చేశాడని కూడా అప్పుడే తెలియడం.*

*మరలా వృత్తి, ఇతర సమస్యలతో అతన్ని గురించి మరిచేపోయాను. తలవని తలంపుగా గత సంవత్సరమే అతను ఇంకా ఆరోగ్యంగా ఉన్నాడని తెలిసి కర్నాటక రాష్ట్రం పావగడ తాలూకా వెంకటాపురంలో వారి ఇంటికి వెళ్లడం జరిగింది.*

*నాకు లోకజ్ఞానం వచ్చినప్పటి నుంచి వయస్సు పైబడి ఆంగ్లేయుల పాలనలో జీవనం సాగించిన వారు తారస పడితే అడిగే వాడిని "అప్పటి సామాజిక పరిస్థితులు ఎలా ఉండేవి" అని. అందరూ చేతులు పైకెత్తి మొక్కుకొంటూ "అది బంగరు కాలం" అనేవారే. అప్పటి సాంఘిక స్థితి గతులు ఒక్కటికూడా చెప్పేవారు కారు! నాకైతే ఆ మాటలు నమ్మబుద్ధి అయ్యేవి కావు. ఆ విషయం తెలుసుకొందామనే కుతూహలంతోనే 102 యేళ్లు నిండిన అతన్ని కలవడం!*

*వారు ఎంత నిజాయితీగా అప్పటి పెత్తందార్ల, వ్యాపారుల దోపిడీలు, దౌర్జన్యాలు, మోసాలు, దొంగతనాలు ఎందుకు ఎలా జరిగేవో చాలా వివరంగా చెప్పినాడు. ఆ వయస్సులోకూడా మతిమరుపు లేకుండా గుర్తుంచుకొని చెప్పడం నాకు ఆశ్చర్యం కలిగించింది.*

*ఏదో ఒక స్థానికత గురించి రాయాలి అనుకొంటున్న నాకు వారు చెప్పిన నగ్న సత్యాలను వివరిస్తూ దగ్గరలో ఒక రచన చేసి ఇప్పటి తరానికి గతాన్ని ఎరుకపరచాలని అనుకొంటున్నాను.*

*ఇప్పటి యువతలో నిజాయితీ లేమి, శ్రమ చేయకపోవడం. ఆధునిక విజ్ఞానం ఆధారంగా సొంతంగా ఆలోచించకుండా ఎవరు ఏది చెబితే దాన్ని నమ్మడం.*

*వి.యన్.రెడ్డి మాత్రం శరీరంలో శక్తి ఉన్నంతవరకూ తన గ్రామం దగ్గర ఖాళీ జాగాల్లో చెట్లు నాటడం, కాలానికి తగినవిధంగా ఎలా పంటలు సాగుచేయడం వంటివి వివరించేవారు. అంతటి సామాజికస్పృహ కలిగిన మానవతా వాది శతాధికంగా జీవించి మూడు తరాలకు సామాజిక వారసత్వ వాహికగా ఉన్నందులకు వారికి ఎంతో ఋణపడి ఉన్నాము.*

*వారికి తుది వీడ్కోలు పలకడానికి వెళ్లినప్పుడు విన్నటువంటి మాటల ప్రకారం మన దేశంలో చివరి స్వాతంత్ర్య సమర యోధుడు వారే అనిపిస్తుంది. అటువంటి వారు మనకు దగ్గరలో ఉన్నదుకు గర్వపడుతూ అశృనివాళి.*

**– సడ్లపల్లె చిదంబరరెడ్డి,**
**రిటైర్డ్ ఉపాధ్యాయులు,**
**ప్రముఖ కవి.**



# వైవిఆర్ ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం

### ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు ..


వైవిఆర్ ప్రాజెక్ట్ గేట్ల వద్ద ప్రవాహం

**ముదిగుబ్బ, అక్టోబర్ 28:**
మొంథా తుఫాన్ కారణంగా ముదిగుబ్బ మండలంలోని వైవిఆర్ ప్రాజెక్టు(యోగివేమన జలాశయం) లోకి వర్షపునీరు వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ముదిగుబ్బ మండలం తహశీల్దార్ నారాయణస్వామి, ప్రాజెక్టు జేఈ కృష్ణకుమార్, సీఐ శివరాముడు రెండు గేట్లని ఎత్తి నీటిని కిందికి వదిలారు. ఈ నీరు నక్కలపల్లి, దొరిగల్లు, ఇందుకూరు, మర్తాడు గ్రామాల మీదుగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి చేరనుంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 0.85 టీఎంసీల నీటి నిల్వ ఉండగా 800 కు పైగా క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. అదే స్థాయిలో గేట్ల ద్వారా నీటిని బయటికి మళ్ళించినట్లు చెప్పారు. రాత్రి కి మరింత పెరిగే అవకాశం ఉన్నందున గేట్లు మీటర్ చొప్పున ఎత్తి మరింత నీరు బయటకు వదలనున్నట్లు తెలిపారు.



వైవిఆర్ ప్రాజెక్టును పరిశీలించి చర్చిస్తున్న అధికారులు

**సందర్శకులు తాకిడి..**

యోగివేమన జలాశయం గేట్లు ఎత్తిన విషయం తెలుసుకున్న యువత మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. ఇలా సందర్శకుల తాకిడి ఎక్కువైంది. ముదిగుబ్బ మండల వ్యాప్తంగా ఉదయం నుండి చిన్నపాటిక జల్లులు కురుస్తుండడంతో పిల్లలు, పెద్దలు వాహనాలలో వెళ్లి డ్యాం వద్ద నీటి ప్రవాహాన్ని తిలకిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కంటి వైద్య శిబిరం నిర్వహణ ఆభినందనీయం

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**గుడిబండ, అక్టోబర్ 28:**
గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలకు కంటి వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లు పేర్కొన్నారు. గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మద్దనకుంట గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎ షబ్బీర్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 174 మంది కంటి పరీక్షలు నిర్వహించుకోగ 117 మంది ఆపరేషన్ కు ఎంపికయ్యారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మన ప్రాంతంలో ప్రజలు కంటి వైద్య చికిత్సలు చేయించుకోవాలంటే ఆర్థిక సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం ఎంతో అనుకూలమన్నారు. ఈ శిబిరం నిర్వహించుటకు తన వంతు సహాయంగా నిలిచినా షబ్బీర్ ను, కంటి ఆసుపత్రి సిబ్బంది ని అభినందించారు. ఇదిలా ఉండగా నిర్వాహకుడు షబ్బీర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న గుడిబండ పి హెచ్ సి ని మెరుగైన వైద్య చికిత్స కోసం సి హెచ్ సి గా మార్చుటకు మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవ చూపాలని కోరగా తిప్పేస్వామి స్పందిస్తూ ఈ విషయం పై సంబందించిన ఉన్నంతధికారుల దృష్టికి తీసుకొనిపోయి సి హెచ్ సి గా మార్చుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు మద్దన్నకుంటప్ప, మండల తెదేపా కన్వీనర్ లక్ష్మి నరసప్ప, తహసీల్దార్ శ్రీధర్, జిల్లా వీరాశైవ లింగయత అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, నాయకులు శివకుమార్, ప్రకాష్ శశిధర్ బాధిపల్లప్ప తదితరులు పాల్గొన్నారు.


నిర్వాహకుడు షబ్బీర్, కంటి వైద్య సిబ్బందిని అభినందిస్తున్న దృశ్యం


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## శీ బసవేశ్వర స్వామికి అభిషేకం

**అమరాపురం, అక్టోబర్ 28:**
అమరాపురంలో శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ బసవేశ్వర స్వామికి కార్తీకమాసం సందర్భంగా మంగళవారం రాత్రి దేవాలయము చుట్టూ మహిళలు దీపాలు వెలిగించారు. అభిషేకం, పంచామృతాభిషేకం, వివిధ రకాల పూజలు అర్చకులు నిర్వహించారు. శ్రీ బసవేశ్వరునిపై సంగీతం, పాటలు మహిళలు పాడారు. పూజా కార్యక్రమాలు వీరసేవ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు భక్తులు తెచ్చిన పూలతో శ్రీ బసవేశ్వర స్వామిని అలంకరణ చేసి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.


పూజల్లో పాల్గొన్న మహిళలు. భక్తి పాటలు పాడుతున్న మహిళలు


శ్రీ బసవేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

# ఎన్.ఎస్.ఎస్ శిబిరం విజయవంతం

**అమరాపురం, అక్టోబర్ 28:**
హిందూపురం బాలాజీ విద్యా విహార్ ఇంటర్, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక ఎన్.ఎస్.ఎస్. శిబిరం విజయవంతమైంది. రెండవ రోజు కిరీకేర గ్రామంలో విద్యార్థులు గ్రామ సేవలో చురుగ్గా పాల్గొన్నారు. ఉదయం ధ్యానంతో ప్రారంభించి, శ్రమదానం చేసి పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామ ప్రధాన రహదారులలో ఉన్న ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరిచారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజ సేవలో భాగం కావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు సేవ సహకారం విలువలను ఆచరణాత్మకంగా నేర్చుకుంటున్నారని తెలిపారు. అలాగే కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. భాస్కర్, మాట్లాడుతూ విద్యార్థులు కృషిని గ్రామానికి అందిస్తున్న సేవలను గుర్తించి వివరించారు ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్. ఎస్ పీ పీ..ఓ. సుప్రియ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్.శిబిరాలు, విద్యార్థులలో క్రమశిక్షణ సామాజిక బాధ్యతలను పెంపొందిస్తాయి తెలిపారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు


పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థినిలు

# చదువు భవిష్యత్తుకు మార్గం చూపిస్తుంది

## విద్యార్థులతో కలిసి ఎస్‌మార్ట్ వాటర్ ప్లాంట్ సందర్శన .. టిసి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాంకుమార్ ..




ఎస్ మార్ట్ వాటర్ ప్లాంట్‌ను సందర్శిస్తున్న ఒకేషనల్ కోర్స్ విద్యార్థులు

**పామిడి, అక్టోబర్ 28:**
చదువు భవిష్యత్తుకు మార్గన్ని చూపిస్తుందని అందువల్ల విద్యార్థులు సాంకేతిక పర్జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలను చేరుకోవాల్సిన అవసరం ఎంతైనావుందని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాంకుమార్ పేర్కొన్నారు. టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల ఒకేషనల్ విద్యలో భాగంగా వారి వారి ట్రేడ్ సంబంధించి మంగళవారం పట్టణంలోని ఎస్ మార్ట్ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం రాంకుమార్ మాట్లాడుతూ విద్యలో రానిస్తేనే ఉజ్వల భవిష్యత్తు సొంతం అవుతుందన్నారు. ప్రతిఏటా మూడు ఒకేషనల్ ట్రేడ్స్ నడపబడుతున్నాయని తెలిపారు. అంతరించిపోతున్న వృత్తి విద్యకు జీవం పోస్తూ నూతన పారిశ్రామిక విధానాలకు అనుగుణంగా 2016లో భారత ప్రదానమంత్రి వృత్తి విద్యలో మార్పులు తీసుకొచ్చి ప్రస్తుత విద్యా విధానం ప్రకారం ప్రతి ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ విద్యను చేర్చి ఉపాధికి అవసరమయ్యే నైపుణ్యాలను విద్యార్థులకు అందించడం ద్వార పరిశ్రమల పనితీరును తెలుసుకోగలుగుతున్నారని తెలియజేశారు. ఎస్ మార్ట్ వాటర్ ప్లాంట్ యజమాని మారుతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ త్రాగునీరు చాలా అవసరం అని కొన్నిప్రాంతాల్లో కాలుష్యం, వ్యర్ధ జలాలతో పలువురు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఈనేపద్యంలో ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం అర్ఓ వాటర్ ప్లాంట్ ను నెలకొల్పి శుద్ధ జలాలను అందిస్తూ ప్రజాసేవ చేస్తూనే మరో ఇద్దరికి ఉపాధిని కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం ఎస్ మార్ట్ వాటర్ ప్లాంట్ నందు విద్యార్థులు పరికరాల పనితీరు వాటి విధానాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈకార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు సత్యం, రామకృష్ణ, మస్తాన్ వలి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పరికరాల పనితీరును వివరిస్తున్న ఎస్‌మార్ట్ వాటర్ ప్లాంట్ యజమాని మారుతి

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముల్లా సర్మస్ వలి ..

**కనేకల్, అక్టోబర్ 28 :**
తుఫాను ప్రభావం వల్ల మండల పరిధిలోని అనేక ప్రాంతాలలో రైతులు సాగుచేసిన పంటలు నష్టపోయారని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం గుర్తించి వారికి నష్టపరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు ముల్లా సర్మస్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు రైతు సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్మస్ వలి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేశారని పంట చేతికందే సమయంలో వర్షం వల్ల పంట నష్టం జరగడంతో రైతులు లబోదిబో మంటున్నారన్నారు. ప్రధాన పంటగా ఈ ప్రాంతంలో వరి, మొక్కజొన్న, టమోటా, ఆకుకూరలు, మిర్చి,పత్తి, వేరుశనగ, సజ్జ, కంది తదితర పంటలు సాగు చేశారన్నారు. కాబట్టి కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకొని పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపట్టి రైతులకు న్యాయం చేసే విధంగా పోరాడుతామన్నారు. అదేవిధంగా మొక్కజొన్న కింటారేటు 1700 ఉండడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని వారం క్రితం వరకు 2000 పైగా ఉన్న మొక్కజొన్న ఉన్నట్టుండి రేటు పడిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన వ్యక్తపరుస్తున్నారన్నారు. దీనికి తోడు స్థానిక వ్యాపారులు మార్కెట్ ధర 1700 ఉంటే స్థానిక వ్యాపారస్తులు మరి దారుణంగా 1500 కే అడుగుతూ రైతులను మరి దారుణంగా మోసం చేస్తున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం రైతుల కష్టాన్ని గుర్తించి పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల ఏపీ రైతు సంఘం ఉపాధ్యక్షుడు చంద్ర హుస్సేన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు సర్మస్ వలి

# ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తాడిపత్రిలోనే కొనసాగింపు



**తాడిపత్రి, అక్టోబర్ 28:**
అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని తాడిపత్రి సబ్ డివిజన్ లో మరో సంవత్సరం పాటు కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్వరులు జారీ చేసింది. తాడిపత్రి సబ్ డివిజన్‌లో నవంబర్ 10వ తేదీ నుండి జనవరి 2026 వరకు ట్రైనింగ్ ప్రోగ్రాంను క్యాన్సిల్ చేస్తూ, ప్రమోషన్ వచ్చేంత వరకు తాడిపత్రి ఏఎస్పీ గానే కొనసాగాలని ప్రభుత్వం. ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మరో సంవత్సరం పాటు తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి కొనసాగనున్నారు.

# ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, అక్టోబర్ 28:**
కార్తీక మాసం ఉత్సవాలలో ఏడవ రోజున మంగళవారం ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిభక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు గావించిన అనంతరం, స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు.



# పంపనూరులో వేడుకగా కల్యాణోత్సవం

**ఆత్మకూరు, అక్టోబర్ 28:**
కార్తీకమాసం మొదటి మంగళవారం కార్తీక శుద్ధ షష్టి సంధర్భంగా వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాలకు పాలాభిషేకం, పంచామృత అభిషేకం, నిర్వహించి బంగారు కవచ అలంకరణ చేశారు. నయ మొప్పగా ఆకుపూజ నిర్వహించి సామూహిక అర్చనలు చేశారు. అనంతరం మహానైవేద్యం సమర్పించి మహామంగళహారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ నిర్వహించారు. యాగమంటపంలో రాహు కాలం పూజలో భాగంగా కుజదోష, కాలసర్పదోష, సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి అభిషేకం, కళ్యాణం, హోమంలో పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అలంకరణ
శ్రీ మంజునాథ స్వామికి అలంకరణ



పంపనూరు ఆలయంలో స్వామి వారికి పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం

# సర్పంచులు కారదర్శులతో సమావేశం

## ఎంపీడీవో వీర రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ..

**యాడికి, అక్టోబర్ 28 :**
యాడికి మండల కేంద్రంలోని ఎంపీటీవో సమావేశ భవనంలో మంగళవారం ఎంపీడీవో వీర రాజు. డిప్యూటీ ఎంపీటీవో శశికళ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పంచాయితీ నిధులు ఉపయోగించే విధానాలను విద్యుత్ తాగునీటి సమస్య పరిసరాల పరిశుభ్రత. తదితర వాటి గురించి వివరించారు. వీటితోపాటు ఇంటి పన్నులు త్వరగా వసూలు చేయాలని వాటికి సచివాలయ సిబ్బంది సహాయం తీసుకోవాలన్నారు. వీటితోపాటు పంచాయతీ అభివృద్ధి కోసం తదితర వాటిపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అరుణ్ కుమార్. మహేశ్వర్ రెడ్డి. వెంకట రాజు. ఆయా పంచాయతీ కార్యదర్శులతో పాటు సర్పంచులు పండు అనురాధ. సంజీవ రాయుడు. రామాంజి నమ్మ. ఓంకారమ్మ. ఆయాగ్రామ సర్పంచులతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో శశికళ



సమావేశానికి హాజరైన సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది.

# మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయవద్దు

## వైకాపా మండల కన్వీనర్ సంజీవ రాయుడు..

**యాడికి. అక్టోబర్ 28 :**
మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం తగదనీ వైసిపి మండల కన్వీనర్ సంజీవరాయుడు పేర్కొన్నారు . యాడికి మండల పరిధిలోని తూట్రాళ్లపల్లి గ్రామం నందు మంగళవారం వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి. తాడిపత్రి మాజీఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్. తూట్రాలపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం ను నిరసిస్తూ , దాని వల్ల కలిగే నష్టాలను, పేద విద్యార్థులు పడే కష్టాలను ప్రజలకు వైస్సార్సీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు వివరించారు. అనంతరం మెడికల్ కళాశాలల ప్రైవేటుపరం ను నిరసిస్తూ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరెడ్డి, కేశవరెడ్డి,ముత్యాలరెడ్డి, నారాయణరెడ్డి, పెద్దరంగస్వామి, కొండారెడ్డి,లక్ష్మిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నారాయణ రెడ్డి, చాకలి వెంకటప్ప, మంగల రామమోహన్, రామాంజినేయులు, నాగేష్, లక్ష్మీనారాయణమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, సుభహన్, దాదా, రంగా, కులాశేఖరరెడ్డి, గురప్ప, లక్ష్మీనారాయణ,వీరభద్రయ్య, మల్లికార్జన తదితరులు పాల్గొన్నారు



తూట్రాలపల్లిలో వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**రామకుప్పం, అక్టోబర్ 28:**
విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారి పూజిత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని విజలాపురం కేజీబీవీ హాస్టల్లో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు కాచిన నీరుని చల్లార్సి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూజిత

# వైకాపా కోటి సంతకాల సేకరణ

**గుత్తి, అక్టోబర్ 28:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం గుత్తి మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టారు. గుత్తి మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా కబాడీ అసోసియేషన్ అధ్యక్షులు గుంతకల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు మంజునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గుత్తి పట్టణ శివారులోని వాల్మీకి విగ్రహం వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడ నుండి వన్నె దొడ్డి కరటికొండ బాచుపల్లి ధర్మాపురం తదితర గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పిపిపి విధానం ద్వారా సామాన్య మధ్యతరగతి పిల్లలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు పునూకుంటుదన్నారు ఈ విధానం వల్ల అత్యంతమైన మెడికల్ విద్య ఉన్నత వర్గాల చేతుల్లోకి వెళ్లిపోయి సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఉన్నత విద్య దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభిస్తుందని వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు మంజునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్ రెడ్డి గంగరాజు సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు ప్రవీణ్ కుమార్ యాదవ్ సుభాష్ రెడ్డి గురు ప్రసాద్ యాదవ్ మహమ్మద్ షఫీ బాచుపల్లి సర్పంచ్ రమేష్ నాయుడు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు వరదరాజులు ఫరూక్ నాయకులు రంగస్వామి రమేష్ రెడ్డి తోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైకాపా నాయకులు



వైకాపా నాయకులు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు ఆయా గ్రామాల ప్రజలు

# ఎంపీపీ పెద్దన్నపై అసంతృప్తి లేదు

## సంతకాలు ఫోర్జరీ చేసిన వారిపై చర్యలు తీసుకోండి.. ఎంపీటీసీల స్పష్టీకరణ.. ఆర్డీవో వసంతబాబుకు వినతి..

**బెళుగుప్ప, అక్టోబర్ 28:**
బెళుగుప్ప మండలం ఎంపీపీ చిలబండ్ల పెద్దన్నపై తమకు ఎటువంటి అసంతృప్తి లేదని, గతంలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబుకు పలువురు ఎంపీటీసీలు వినతి పత్రం అందజేశారు. తగ్గుపర్తి ఎంపీటీసీ ( వైస్ ఎంపీపీ) పుష్పావతి,బెళుగుప్ప ఎంపీటీసీ 1 శకుంతల బాయి, బెళుగుప్ప ఎంపీటీసీ 2 ఈశ్వరప్ప, కాలువపల్లి ఎంపీటీసీ అంజనమ్మ,శీర్పి ఎంపీటీసీ నాగరత్నమ్మ, దుద్దేకుంట ఎంపీటీసీ (ఎంపీపీ) పెద్దన్న మంగళవారం కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో వసంతబాబుతో మాట్లాడుతూ ఇటీవల తమ సంతకాలను ఫోర్జరీ చేసి ఎంపీపీ చిలబండ్ల పెద్దన్నపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతిపత్రం ఇచ్చినటు తెలిసిందన్నారు. అయితే ఈ విషయం పూర్తిగా నిరాధారమన్నారు. తాము ఎంపీపీ చిలబండ్ల పెద్దన్నపై ఎటువంటి అవిశ్వాస తీర్మానానికి సంతకాలు చేయలేదన్నారు. ఆ తీర్మానానికి తమకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఎంపీపీ చిలబండ్ల పెద్దన్న పై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎటువంటి అసంతృప్తి లేదన్నారు. గతంలో మీకు ఇచ్చిన వినతి పత్రంలో మా సంతకాలను కొంతమంది ఫోర్జరీ చేసిన వ్యక్తులపై విచారణ జరిపి, భవిష్యత్తులో ఇటువంటి తప్పుడు చర్యలు జరగకుండా వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఎంపీటీసీలు కోరారు. అనంతరం వినతిపత్రాన్ని ఆర్డీవో వసంతబాబుకు అందజేశారు. ఆర్డీవో వసంతబాబుకు వినతిపత్రం అందజేసిన వారిలో తగ్గుపర్తి ఎంపీటీసీ పుష్పావతి, బెళుగుప్ప ఎంపీటీసీ -1 శకుంతల బాయి, బెళుగుప్ప ఎంపీటీసీ 2 ఈశ్వరప్ప, కాలువపల్లి ఎంపీటీసీ అంజనమ్మ,శీర్పి ఎంపీటీసీ నాగరత్నమ్మ, దుద్దేకుంట ఎంపీటీసీ చిలబండ్ల పెద్దన్న పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ వసంత బాబుతో మాట్లాడుతున్న బెళుగుప్ప మండలం ఎంపీటీసీలు




ఆర్డీవో వసంతబాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీటీసీలు

# రామాయణ పారితోషికం క్యాన్సర్ బాలలకు విరాళం

పెద్ద మనసు చాటుకున్న వివేక్ ఒబెరాయ్
బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ తన గొప్పమనసుతో మరోసారి వార్తల్లో నిలిచారు. అగ్ర దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో కథానాయకుడిగా నటిస్తుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటించబోతుంది. రావణుడిగా యష్ నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విభిషణుడి పాత్రలో నటించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించిన పారితోషికంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు వివేక్. 'రామాయణం' సినిమాకు తాను అందుకునే పూర్తి పారితోషికాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వివేక్ ప్రకటించారు. తన జీవితంలో ఏది చేసినా పూర్తి ప్రేమతోనే చేస్తానని చెప్పిన వివేక్ తన పారితోషికాన్ని క్యాన్సర్‌తో పోరాడుతున్న పిల్లల సహాయార్థం విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రాకు నేను స్పష్టంగా చెప్పాను ఈ సినిమాకు 'నాకు ఒక పైసా కూడా వద్దు'. నేను బలంగా నమ్మే ఒక మంచి కారణం కోసం ముఖ్యంగా క్యాన్సర్ పిల్లల వైద్యం కోసం ఈ మొత్తాన్ని వినియోగించాలనుకుంటున్నాను అని వివేక్ ఒబెరాయ్ వెల్లడించారు.



# ఉప్పెన లెవల్లో డ్యూడ్



మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ కొత్త దర్శకులకు దన్నుగా నిలుస్తారనే విషయం మరోసారి రుజువైంది. అప్పట్లో వైష్ణవ్ తేజ్ , కృతిశెట్టిని హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'ఉప్పెన' సినిమాను నిర్మించింది. ఆ మూవీతో బుచ్చిబాబు సానా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కొత్త వాళ్ళతో తీసిన 'ఉప్పెన' సినిమా ఘన విజయాన్ని సాధించింది. ఏకంగా వంద కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. సింగిల్ లాంగ్వేజ్ లోనే ఆ సినిమా ఆ రికార్డ్ ను సాధించడం విశేషం. ఓ కొత్త హీరో, హీరోయిన్ల సినిమా ఆ స్థాయి వసూళ్ళను గతంలో ఎప్పుడూ చేయలేదు. అయితే దానిని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే ఇప్పుడు అదే రికార్డ్ ను రిపీట్ చేసింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'డ్యూడ్' మూవీని నిర్మించింది. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమాతో కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. గతంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు 'డ్యూడ్' సైతం చక్కని విజయాన్ని అందుకుని అతనికి హ్యాట్రిక్ ను అందించింది. ఈ సినిమా ఇంతవరకూ వంద కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సైతం హర్షం వ్యక్తం చేసింది. 'ఉప్పెన' తర్వాత నూతన దర్శకుడితో తాము తీసిన 'డ్యూడ్' సైతం వందకోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తామని తెలిపింది.

# ఫౌజీ మూవీలో యంగ్ ప్రభాస్‌గా దర్శన్




సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు, మహేశ్ బాబు బావ సుధీర్ బాబు ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో హీరోగా తనకంటూ ఓ గుర్తింపును సంపాదించుకున్నాడు. కృష్ణ చిన్నకూతురు ప్రియదర్శిని భర్త అయిన సుధీర్ బాబు తన కొడుకులనూ సినిమా రంగంలోకే తీసుకొస్తుండటం విశేషం. ప్రియదర్శిని, సుధీర్ బాబు జంటకు ఇద్దరు కొడుకులు. పెద్దబ్బాయి చరిత మానస్. ఇతను గతంలో 'భలే భలే మొగాడివోయ్' చిత్రంలో చిన్నప్పటి నాని (ఔజీనితి) గా నటించాడు. అలానే చిన్న కొడుకు దర్శన్ కూడా కొన్ని సినిమాల్లో నటించాడు. 2018లో వచ్చిన 'గూఢచారి'లో చిన్నప్పటి అడివి శేష్ గానూ, 2022లో వచ్చిన 'సర్కారు వారి పాట'లో చిన్నప్పటి మహేశ్ బాబు గానూ దర్శన్ నటించాడు. తాజాగా సుధీర్ బాబు తనయుడు దర్శన్ 'ఫౌజీ' మూవీలో యంగ్ ప్రభాస్ గా నటిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా అతని తండ్రి సుధీర్ బాబు తెలిపాడు. సుధీర్ బాబు నవంబర్ 7న విడుదల కాబోతున్న తన తాజా చిత్రం 'జటాధర' ప్రమోషన్స్ సమయంలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ సినిమాలో భారీ సంస్కృత సంభాషణలు ఉన్నాయని, వాటిని చాలా సులువుగా, సునాయాసంగా దర్శన్ చెప్పేశాడని యూనిట్ సభ్యులు అంటున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ'తో ప్రభాస్ సరసన ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తోంది.

# మీకేమి అనిపిస్తే అదే నిజం.. రష్మిక


ఎప్పుడు చెప్పలో అప్పుడే చెబుతానంటూ రిప్లై విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు.
రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.



# అడవిశేష్.. డెకాయిట్ ఉగాదికి రిలీజ్



అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



ఖైదీ
మూవీకి 42 ఏళ్లు
అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ' . 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.